తెలుగు దినపత్రిక
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్త పత్రిక
19-08-2026
బుధవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 192
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
www.siridaily.com
సిరి
People's Voice వార్తపత్రిక
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
epaper.siridaily.com
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575



తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్లు తమ సమస్యల పరిష్కారం కోసం ఒక్కతాటిపైకి వచ్చారు. ట్రాన్స్‌కో, జెన్కో, డిస్కంలలోని వివిధ విభాగాలు, జేఏసీలు ఏకమై ప్రభుత్వ విధానాలపై గళమెత్తేందుకు సిద్ధమయ్యాయి. విద్యుత్ సౌధ వేదికగా నేడు జరగనున్న మహాధర్నాతో తమ హక్కుల కోసం సమరశంఖం పూరించనున్నారు. వేలాది మంది ఉద్యోగులు, ఆర్టిజన్లు ఏకమవుతున్న నేపథ్యంలో ఈ ఆందోళన ప్రభుత్వం ముందు ఎలాంటి సవాల్‌గా మారుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

## కాంగ్రెస్ సర్కారుపై
# సమరం!

- నేడు విద్యుత్ సౌధ వద్ద విద్యుత్ ఉద్యోగుల మహాధర్నా
- ఆర్టిజన్ల సమస్యలు, పీఆర్సీ సాధన, ప్రైవేటీకరణ వ్యతిరేకత ప్రధాన ఎజెండా
- వైటీపీఎస్ ఔట్‌సోర్సింగ్ టెండర్లను రద్దు చేయాలని డిమాండ్
- ధర్నాలో పాల్గొంటే చర్యలు తప్పవని యాజమాన్యాల హెచ్చరిక
- 40 వేల మంది రెగ్యులర్ ఉద్యోగులు, 19 వేల మంది ఆర్టిజన్లు
- రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న ఆందోళన

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 18 (సిరి న్యూస్):
తెలంగాణలోని విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్ల సమస్యలపై యావత్ విద్యుత్ కార్మిక లోకం ఒక్కటయింది. కలగలిస్తేనే కార్యం సాధించగలమన్న ఆలోచనతో అన్ని విభాగాలు, అన్ని జేఏసీలు ఏకమయ్యాయి. సర్కారు ఉద్యోగ వ్యతిరేక విధానాలపై గళమెత్తేందుకు నేడు విద్యుత్ సౌధ కేంద్రంగా మహాధర్నాకు సిద్ధమయ్యాయి. తెలంగాణ విద్యుత్ వ్యవస్థలోని ప్రధాన విభాగాలైన ట్రాన్స్‌కో, జెన్కో, డిస్కంల పరిధిలో పనిచేస్తున్న లక్షలాది మంది ఉద్యోగులు తమ హక్కుల కోసం సమరభేరి మోగించనున్నారు. ప్రజా ప్రయోజనాల కోసం నిరంతరం శ్రమిస్తున్న విద్యుత్ ఉద్యోగుల హక్కులను ప్రభుత్వం కాలరాయడమే ఈ ఆందోళనకు మూలకారణమని జేఏసీ నేతలు మండిపడుతున్నారు. రాష్ట్రంలో సుమారు 40 వేల మంది రెగ్యులర్ ఉద్యోగులు, 19 వేల మంది ఆర్టిజన్లతో నడుస్తున్న విద్యుత్ వ్యవస్థలో మిగతా 2వ పేజీలో..



## యాజమాన్యాల బెదిరింపులకు
# తలొగ్గేది లేదు..

- ప్రైవేటు భాగస్వామ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోం
- న్యాయమైన డిమాండ్ల సాధనకోసమే ఈ పోరాటం
- యాజమాన్యాలు స్పందించకపోవడం వల్లే ధర్నా చేయాల్సి వస్తోంది
- తెలంగాణ పవర్ జేఏసీ
- నేడు విద్యుత్ సౌధ వద్ద మహాధర్నా

తెలంగాణ బ్యూరో (సిరి న్యూస్):
తెలంగాణలోని విద్యుత్ ఉద్యోగుల ధర్నాపై యాజమాన్యం చేస్తున్న బెదిరింపులకు తాము భయపడేది లేదని తెలంగాణ పవర్ జేఏసీ నేతలు తేల్చిచెప్పారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ కన్వీనర్ సాయిబాబా మాట్లాడుతూ.. యాజమాన్యం జారీ చేసే నోటీసులు మిగతా 2వ పేజీలో..

# విద్యుత్ రంగంలో కొత్త దిశగా తెలంగాణ

- రాష్ట్రాన్ని క్లీన్ ఎనర్జీ తయారీ కేంద్రంగా చేస్తాం
- పెట్టుబడిదారులకు స్వర్గధామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ఇండియా ఎనర్జీ సమ్మిట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్


2


2

## చంపత్ రాయ్, అనిల్ మిశ్రాకు
# సిట్ క్లీన్‌చిట్

- అయోధ్య రామ మందిర విరాళాల కేసులో కొనసాగుతున్న దర్యాప్తు
- మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌కు ఊరట
- మాజీ సభ్యుడు అనిల్ మిశ్రాకు కూడా క్లీన్‌చిట్
- ఇద్దరిపై ఎలాంటి నేరపూరిత తప్పిదం లేదన్న ఎస్ఐటీ
- ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి తుది నివేదిక సమర్పణ
- నివేదికను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకు అందజేత

# హరీశ్‌రావు అబద్ధాల రావు

- పొంగులేటి తీవ్ర విమర్శలు
- ప్రైవేట్ భూములకు 22ఏ నుంచి విముక్తి
- సాంకేతిక సమస్యలు తలెత్తాయని వెల్లడి
- ప్రజలకు భేషరతుగా క్షమాపణలు
- హరీశ్ విమర్శలు హాస్యాస్పదమని వ్యాఖ్య
- ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు
- నెలాఖరు నాటికే భూ సమస్యల పరిష్కారం
- అధికారులకు పొంగులేటి కఠిన ఆదేశాలు



హైదరాబాద్, (సిరి న్యూస్):
మాజీ మంత్రి, బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్‌రావుపై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సంచలన విమర్శలు చేశారు. హరీశ్‌రావు తన రాజకీయ పబ్బం గడుపుకోవడానికి అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఆయన పేరును 'అబద్ధాల రావు'గా మార్చుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. నిషేధిత భూముల (22ఏ) వ్యవహారంలో హరీశ్‌రావు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఒక ప్రముఖ వార్తా ఛానెల్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన ఆయన, ప్రైవేట్ ఆస్తులు 22ఏ జాబితాలోకి వెళ్లడం వెనుక ఉన్న సాంకేతిక కారణాలను వివరంగా వెల్లడించారు. తాము తప్పును దాచిపెట్టేందుకు ప్రయత్నించడం లేదని, బాధ్యతాయుతమైన ప్రభుత్వంగా ప్రజలకు నిజాన్ని వివరించామని స్పష్టం చేశారు. 22ఏ జాబితా కారణముగా ప్రైవేట్ ఆస్తుల రిజిస్ట్రేషన్లకు విఘాతం కలిగిందనేది వాస్తవమేనని, అయితే ఈ సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పొంగులేటి తెలిపారు. భూముల క్లియరెన్స్ మిగతా 2లో..

# అన్యాయంగా ఓట్లను తొలగించారు

- తెలంగాణలో 73 లక్షల ఓట్లు డిలిట్
- పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్
- హైదరాబాద్‌లో బీఎల్‌వోలు ఇళ్లకు వెళ్లలేదని విమర్శ
- పేదలు, వలస కూలీల ఓట్లే ఎక్కువగా తొలగించారని వ్యాఖ్య
- 2002 నాటి ఓటర్ల జాబితా ఎంతమందికి అందుబాటులో ఉందని ప్రశ్న
- రాష్ట్రంలో 73 లక్షల ఓట్లు తొలగించారని ఆరోపణ
- మొత్తంగా 92 లక్షల ఓట్లు ప్రశ్నార్థకంగా మారాయని వ్యాఖ్య
- డీలిమిటేషన్, పోలింగ్ కేంద్రాల మార్పుతో పాత వివరాల్లో గందరగోళం
- ఎన్నికల సంఘాన్ని కేంద్రం తన జేబు సంస్థగా మార్చుకుందని విమర్శ




హైదరాబాద్, (సిరి న్యూస్):
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో తెలంగాణలో ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఎస్ఐఆర్ ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నేపథ్యంలో గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఎవరి ఇళ్లకూ వెళ్లలేదని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. పేదలు, వలస కూలీల ఓట్లనే ఎక్కువగా తొలగించారని అన్నారు. 2002 నాటి ఓటర్ల జాబితా ఎంతమందికి మిగతా 2వ పేజీలో..

# భూమిలేని పేదలకు ఎకరం..

- భూ లక్ష్మి పథకం కింద పేదలకు ఎకరం చొప్పున ఇస్తామన్న కవిత
- రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలేనని విమర్శ
- రాష్ట్రంలో రేవంత్, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ సాగుతోందని ఆరోపణ



హైదరాబాద్, (సిరి న్యూస్):
తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని మిగతా 2లో..

# భూ దందాలపై ఈటల ధ్వజం!

- కాంగ్రెస్ పాలనలో భూ అక్రమాలు రెండింతలు
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణ
- సెక్షన్ 22 ఏ నిషేధిత జాబితాలో భూములు చేర్చడంపై ఆగ్రహం
- భూములను లాక్కొని భూమాఫియాకు కట్టబెట్టే కుట్ర
- ధరణి పోర్టల్ స్థానంలో ఏమాత్రం మార్పు రాలేదని విమర్శ
- రేవంత్ సర్కార్ సెటిల్‌మెంట్ చేసుకుంటోందని వ్యాఖ్యలు



హైదరాబాద్, (సిరి న్యూస్):
రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాల కంటే ప్రస్తుత కాంగ్రెస్ పాలనలోనే భూ దోపిడీ రెండింతలు పెరిగిందని భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ మరియు రేవంత్ రెడ్డి ప్రభుత్వాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు గతంలో ప్రజలకు కేటాయించిన స్థలాలు, పరిశ్రమల ఏర్పాటు కోసం ఇచ్చిన భూములు, చివరికి ప్రభుత్వమే మిగతా 2లో..

# యాజమాన్యాల బెదిరింపులకు తలొగ్గేది లేదు..

**మొదటిపేజీ తరువాయి**

మామూలుగా వచ్చేవేనని, వాటికి భయపడాల్సిన పనిలేదన్నారు. గత నెల 18వ తేదీనే నాలుగు కంపెనీల యాజమాన్యాలకు నోటీసులు ఇచ్చామని, వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడం వల్లే ఆందోళనకు సిద్ధమయ్యామని స్పష్టం చేశారు. తమ హక్కులను కాలరాయడానికి యాజమాన్యాలు అవలంబిస్తున్న ఏకపక్ష విధానాలపైనే తాము నిరసన తెలుపుతున్నామని, దీనికి నాలుగు కంపెనీల యాజమాన్యాలదే పూర్తి బాధ్యత అని సాయిబాబా అన్నారు. పనిభారం విపరీతంగా పెరిగిందని, తక్షణమే ఖాళీలన్నీ భర్తీ చేయాలని కోరినా యాజమాన్యాలు పట్టించుకోలేదని మండిపడ్డారు. మహారాష్ట్రలో అమలు చేసిన విధంగా రైతు డిస్కం ఏర్పాటు చేయాలని కోరినా స్పందన లేదని, అన్ని క్యాడర్ల ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడంలోనూ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. తమ ముందుంచిన 14 ప్రధాన డిమాండ్లపై కనీసం చర్చలకు కూడా పిలవకుండా మొండి వైఖరి ప్రదర్శించడమే నేటి మహాధర్నాకు ప్రధాన కారణమని స్పష్టం చేశారు. మా సంస్థల్లో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని జేఏసీ నేతలు హెచ్చరించారు. నేడు విద్యుత్ సౌధ కేంద్రంగా జరగనున్న మహాధర్నాలో రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా ఉద్యోగులు, కార్మికులు, ఆర్టీసియన్లు అందరూ సంఘటితంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జేఏసీ నేతలు రత్నాకర రావు, జేఎల్ జనప్రియ, సదానందం, తాజోద్దీన్ బాబా తదితర వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# విద్యుత్ రంగంలో కొత్త దిశగా తెలంగాణ

- **రాష్ట్రాన్ని క్లీన్ ఎనర్జీ తయారీ కేంద్రంగా చేస్తాం**
- **పెట్టుబడిదారులకు స్వర్గధామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**
- **ఇండియా ఎనర్జీ సమ్మిట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
- **ఏఐ టెక్నాలజీతో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నాం**
- **టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్**

**హైదరాబాద్, ఆగస్టు 18 (సిరి న్యూస్):**

తెలంగాణలోని విద్యుత్ సంస్థలు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని దేశంలోనే ముందుంటున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని హైటెక్స్ నోవాటెల్‌లో నిర్వహించిన 'ఇండియా ఎనర్జీ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో 2026' కార్యక్రమాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణను పెట్టుబడిదారులకు స్వర్గధామంగా, క్లీన్ ఎనర్జీ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. ప్రజలకు చేరువయ్యే ప్రతి వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందంజలో ఉంటుందని స్పష్టం చేశారు. సమ్మిట్‌లో భాగంగా నిర్వహించిన 'మాడర్నైజింగ్ ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ స్మార్ట్ గ్రిడ్స్ ఫర్ ఎ రిలయబుల్ పవర్ ఫ్యూచర్' ప్యానెల్ చర్చలో టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ పాల్గొని సంస్థలో అమలు చేస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సు, నెట్‌వర్క్ మ్యాపింగ్ మరియు స్మార్ట్ మీటరింగ్ కార్యక్రమాల గురించి వివరించారు. టీజీఎస్పీడీసీఎల్‌లో ప్రతిరోజూ, ప్రతి వారం విద్యుత్ వ్యవస్థ పనితీరుపై సమగ్ర విశ్లేషణలు నిర్వహిస్తున్నామని, ఏఐ సాంకేతికత ద్వారా తక్కువ సమయంలో భారీ డేటాను విశ్లేషించి నష్టాలను తగ్గించడంతో పాటు నాణ్యమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు.

**నెట్‌వర్క్ మ్యాపింగ్ - స్మార్ట్ మీటరింగ్ విశేషాలు**

జూలై నెలలోనే సంస్థ విద్యుత్ నెట్‌వర్క్‌కు సంబంధించిన 'ఎండ్‌టుఎండ్ నెట్‌వర్క్ మ్యాపింగ్' పూర్తి చేసిందని సీఎండీ జితేష్ వి. పాటిల్ తెలిపారు. వినియోగదారుల యూఎస్‌సీ నంబర్ ఆధారంగా విద్యుత్ సరఫరా ఏ పోల్, ఏ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్, ఏ సబ్‌స్టేషన్, ఏ ఫీడర్ ద్వారా వస్తోందో కచ్చితంగా గుర్తించే సామర్థ్యాన్ని సాధించామన్నారు. హైదరాబాద్ నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ కేబులింగ్ విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. స్మార్ట్ మీటర్ల ద్వారా వినియోగదారులు ఫిర్యాదు చేయకముందే సమస్యలను గుర్తించి పరిష్కరించవచ్చని, బిల్లులు పెరుగుతాయనే అపోహలు పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టానికి అనుగుణంగా వినియోగదారుల డేటా గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ట్రాన్స్‌కో సీఎండీ డి. కృష్ణ భాస్కర్, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కె. వరుణ్ రెడ్డి, డైరెక్టర్లు వి. శివాజీ, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీఎండీ జితేష్ వి. పాటిల్ ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన వివిధ సాంకేతిక ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించి పరిశీలించారు.






# కాంగ్రెస్ సర్కారుపై సమరం!






**మొదటిపేజీ తరువాయి**

ఈ సంఘటిత పోరాటం ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారే అవకాశం ఉంది.

**ఆర్టిజన్ల సమస్యలపైనే ప్రధాన దృష్టి**

'ఒకే సంస్థ ఒకే విధానం' అనే నినాదంతో విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లకు బోర్డు సర్వీస్ రూల్స్ అమలు చేయాలన్నది సంఘాల ప్రధాన డిమాండ్. కొన్నాళ్లక్రితం సమ్మె చేసిన ఆర్టిజన్ల విషయంలో ప్రభుత్వం నమ్మించి గొంతు కోసిందని అన్ని సంఘాలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నాయి. అప్పట్లో రాజకీయ నాయకుల ద్వారా చర్చల పేరుతో బేషరతుగా సమ్మె విరమింపజేసినా, నాలుగు నెలలు దాటుతున్నా ఆర్టిజన్ల సమస్యలు ఒక్కటి కూడా పరిష్కారానికి నోచుకోలేదు. రెగ్యులర్ ఉద్యోగులకు లభించే ప్రయోజనాల్లో కనీసం 90 శాతం కూడా దక్కని ఆర్టిజన్లు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో నేటి మహాధర్నా ద్వారా తమ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు.

**వైటీపీఎస్ ప్రైవేటీకరణపై గుర్రు**

తెలంగాణలోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలలో పనుల నిర్వహణను ప్రైవేటుపరం చేస్తుండటం ఉద్యోగ సంఘాల ఆగ్రహానికి మరో ప్రధాన కారణం. ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో కోల్ యాష్ ప్లాంట్ నిర్వహణను తక్కువ ఖర్చుతో చేసేందుకు జెన్కో ఉద్యోగులు సిద్ధంగా ఉన్నా, రూ. 70 కోట్లు అదనంగా ఖర్చు పెట్టి 1200 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులను పెట్టుకునేలా టెండర్లు పిలవడంపై జాక్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దీనిపై ఇప్పటికే పలుమార్లు డిప్యూటీ సీఎంను కలిసినా ఫలితం లేకపోవడంతో కార్మికలోకం రగిలిపోతోంది. 2026 పే స్కేల్ ప్రకటనలో జాప్యం ప్రతి నాలుగేళ్లకోసారి అందించాల్సిన పీఆర్సీ గడువు ఏప్రిల్ నాటికి ముగిసినా, ఇప్పటివరకు కనీసం కమిటీ కూడా వేయకపోవడం ఉద్యోగులకు ఆగ్రహం తెప్పించింది. అత్యంత ప్రమాదకరమైన క్షేత్రస్థాయి విధుల్లో ఉన్న విద్యుత్ ఉద్యోగుల జీతాలు ఎక్కువనే సాకుతో పే రివిజన్ ఆపడం సరికాదమని సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు. మరోవైపు, నేటి మహాధర్నాలో పాల్గొంటే ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తప్పవని ట్రాన్స్‌కో, డిస్కం, జెన్కో యాజమాన్యాలు హెచ్చరించినప్పటికీ, కార్మికులు వెనకడుగు వేయకుండా జిల్లాల వారీగా తరలివస్తున్నారు.

**ప్రధాన డిమాండ్లు**

- ఉద్యోగులు, ఆర్టిజన్లు మరియు పెన్షనర్ల కోసం పే రివిజన్ నెగోషియేషన్ కమిటీని ఏర్పాటు చేయాలి.
- వైటీపీఎస్ కోల్, యాష్ విభాగాల్లో ఓఅండ్ఎం కార్యకలాపాల ఔట్‌సోర్సింగ్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలి.
- ఆర్టిజన్లకు బోర్డు సర్వీస్ రూల్స్ అమలు చేయడంతో పాటు, అన్‌మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ వర్కర్లను ఆర్టిజన్లుగా గుర్తించాలి.
- 1999 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు జీపీఎఫ్ మరియు పెన్షన్ సౌకర్యం కల్పించాలి.
- అన్ని కేడర్లలో ఖాళీలను భర్తీ చేసేందుకు నూతన నియామకాలు చేపట్టాలి.
- మహారాష్ట్ర నమూనాలో రైతు డిస్కం ఏర్పాటు చేయాలి.
- ఈపీఎఫ్ బకాయిలను ఎలాంటి సీలింగ్ లేకుండా యాజమాన్య వాటా చెల్లించాలి.
- అన్ని కేడర్లలో ఉద్యోగులకు రెగ్యులర్ ప్రమోషన్లు కల్పించాలి.
- ట్రాన్స్‌కో మరియు డిస్కంలలో సబ్‌స్టేషన్ల షిఫ్ట్ ఆపరేషన్ కోసం అవసరమైన పోస్టులు మంజూరు చేసి భర్తీ చేయాలి.
- ఈపీఎఫ్ రిటైర్డ్ ఉద్యోగులకు జీపీఎఫ్ పెన్షనర్లతో సమానంగా వైద్య సౌకర్యాలు కల్పించాలి.
- 2022 వేతన సవరణ పే స్కేళ్లను పూర్తిగా అమలు చేయాలి.
- జనరల్ ట్రాన్స్‌ఫర్ పాలసీని పారదర్శకంగా అమలు చేయాలి.
- రాష్ట్ర విద్యుత్ అవసరాలకు అనుగుణంగా జెన్కో ద్వారా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలి.
- ట్రాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లను మరింత బలోపేతం చేయాలి.

# హరీశ్‌రావు అబద్ధాల రావు

**మొదటిపేజీ తరువాయి**

కోసం ప్రభుత్వం డబ్బులు వసూలు చేస్తోందంటూ హరీశ్‌రావు చేసిన ఆరోపణలను ఆయన పూర్తిగా ఖండించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూములు కానివాటిని, ప్రైవేట్ వ్యక్తుల హక్కు భుక్తాల్లో ఉన్న భూములను కచ్చితంగా నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని హామీ ఇచ్చారు. గత కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగా తాము నిందలను ఇతరులపై నెట్టివేసి దబాయించే రకం కాదని తేల్చి చెప్పారు. ఈ భూ సమస్యలు ఎందుకు తలెత్తాయో వివరిస్తూ.. 1998 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుండి ఇప్పటి వరకు జీవోలు, ప్రభుత్వ మెమోల ద్వారా హక్కులు పొందిన భూముల వివరాలను గత ప్రభుత్వం ఆన్‌లైన్ డేటాబేస్‌లో సరిగ్గా అప్‌లోడ్ చేయలేదని పొంగులేటి వెల్లడించారు. సాఫ్ట్ కాపీలు అందుబాటులో లేకపోవడంతో, హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లాల కలెక్టర్లు పాత రికార్డుల ఆధారంగా 22ఏ జాబితాను సిద్ధం చేసి అప్‌లోడ్ చేశారని, దానివల్లనే ఈ సాంకేతిక సమస్య ఉత్పన్నమైందని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని తాము ముందుగానే గుర్తించి, యుద్ధప్రాతిపాదికన రికార్డుల ప్రక్షాళన పూర్తి చేస్తున్నామని చెప్పారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం పట్ల పూర్తి చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్నాయని మంత్రి పునరుద్ఘాటించారు. సాంకేతిక కారణాల వల్ల ప్రజలకు జరిగిన ఇబ్బందికి అధికారుల తరఫున తానే స్వయంగా క్షమాపణలు చెప్పానని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో 'ధరణి' పోర్టల్ తెచ్చిన తిరోగమన మార్పుల వల్ల ఎంతోమంది సామాన్యులు ఆస్తులు కోల్పోయి రోడ్డున పడ్డారని, ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్నా నాటి ప్రభుత్వం కనీసం స్పందించలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులకు నిజంగా నిబద్ధత ఉంటే నాటి ధరణి అక్రమాలపై గుండెల మీద చేయి వేసుకుని సమాధానం చెప్పాలని సవాలు విసిరారు. హైదరాబాద్ కోర్ ఏరియాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయబద్ధమైన భూ యజమానుల ఆస్తులకు తమ ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ ఆస్తులను బంధువులకు, అనుచరులకు పంచిపెట్టే సంస్కృతి తమది కాదని చెప్పారు. క్షేత్రస్థాయిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ నెలాఖరు నాటికే సమస్యలన్నింటినీ పరిష్కరించేలా గడువు విధించామని తెలిపారు. అర్హులైన ప్రజలకు ఎలాంటి ఆటంకం కలగకుండా రిజిస్ట్రేషన్లు వేగవంతం చేస్తామన్నారు.

22ఏ సమస్యను శాశ్వతంగా, వేగంగా పరిష్కరించడానికి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల ఐజీ లోకేశ్, రాజీవ్ గాంధీలతో పాటు మరొక ముగ్గురు కీలక అధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కమిటీ రాబోయే 15 రోజుల పాటు ప్రతిరోజూ సమావేశమై, హైదరాబాద్ కోర్ ప్రాంతంతో పాటు ఇతర జిల్లాల్లో ఉన్న నిజమైన హక్కుదారుల వినతులను పరిశీలించి తక్షణ పరిష్కారం చూపిస్తుందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ల కోసం దరఖాస్తు చేసుకునే ప్రజలకు ఎలాంటి అవస్థలు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి చెప్పారు. స్లాట్ల కొరత ఏర్పడితే తక్షణమే అదనపు స్లాట్లను అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ పారదర్శక చర్యల వల్ల ప్రైవేట్ భూ యజమానులకు ఎలాంటి నష్టం జరగదని, భూములపై పూర్తి హక్కులు పునరుద్ధరించబడతాయని ఆయన భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీ కలిసి చేసే కుట్రలను తిప్పికొడతామని పొంగులేటి హెచ్చరించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం పక్కన పెట్టి, కేవలం వార్తల్లో నిలవడానికే హరీశ్‌రావు అనుచిత విమర్శలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయిలో పారదర్శక పాలన అందిస్తూ, ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.





# భూ దందాలపై ఈటల ధ్వజం!

**మొదటిపేజీ తరువాయి**

స్వయంగా లేఅవుట్లు వేసి విక్రయించిన భూములను కూడా ఇప్పుడు 22 ఏ (వివాదాస్పద/నిషేధిత) జాబితాలో చేర్చడం దారుణమని ఆయన మండిపడ్డారు.

రైతులు దశాబ్దాలుగా నమ్ముకుని సాగు చేసుకుంటున్న భూములను దౌర్జన్యంగా లాక్కోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఈటల ఆరోపించారు. పేదలు, రైతుల నుంచి భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుని, వాటిని రియల్ ఎస్టేట్ మరియు భూమాఫియాకు దారాదత్తం చేయడమే ప్రభుత్వాల ప్రధాన నైజంగా మారిందని ధ్వజమెత్తారు. ధరణి పోర్టల్ స్థానంలో కొత్త మార్పులు తీసుకొచ్చామని చెప్తున్నప్పటికీ, ప్రజల భూములను లాక్కునే ప్రభుత్వాల ధోరణిలో ఎలాంటి మార్పు రాలేదని ఆయన వ్యాఖ్యానించారు.

గత కేసీఆర్ ప్రభుత్వం భూ దందాలకు మరియు అక్రమాలకు పాల్పడితే, ఇప్పటి రేవంత్ రెడ్డి సర్కార్ ఆ భూములను తమకు అనుకూలంగా 'సెటిల్ మెంట్లు' చేసుకుంటోందని సంచలన ఆరోపణలు చేశారు. గతంలో జరిగిన హుజూరాబాద్ శాసనసభ ఉప ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నాయకులు నీళ్లలా ఖర్చు చేసిన రూ. వందల కోట్లు ఇలాంటి భూ దందాలు, అక్రమ మార్గాల ద్వారా సంపాదించినవేనని ఆయన విమర్శించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేదల కడుపు కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ శివారులోని గల్ఫ్ ఆయిల్ కంపెనీకి చెందిన భూములు ఫీనిక్స్ కంపెనీ మీదుగా ఏ రకంగా చేతులు మారాయో రాష్ట్ర ప్రజలందరికీ బాగా తెలుసని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ భూ మార్పిడి వ్యవహారంలో, అక్రమాల్లో బడా రాజకీయ నాయకుల హస్తం ఉందని ఆరోపించారు. ప్రభుత్వాలు పేదలకు, రైతులకు న్యాయం చేయాల్సింది పోయి, బడా రియల్ ఎస్టేట్ మాఫియాలకు, బిల్డర్లకు కొమ్ము కాయడం తగదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ బాధితులైన పేదలు, రైతుల తలరాతలు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి సంపాదించుకున్న సొంత భూములను 22 ఏ జాబితాలో చేర్చడంతో సామాన్యులు రిజిస్ట్రేషన్లు కాక, అవసరాలకు అమ్ముకోలేక తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. భూ హక్కుల రక్షణ కోసం బాధితులు అధికారుల చుట్టూ, ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తోందని మండిపడ్డారు. ఈ రకమైన భూ అరాచకాలు, అక్రమ సెటిల్‌మెంట్లను బీజేపీ చూస్తూ ఊరుకోదని ఈటల స్పష్టం చేశారు. పేదలు, రైతుల హక్కులను కాపాడే వరకు తమ పార్టీ ప్రభుత్వంపై రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని తేల్చి చెప్పారు. సేకరించిన భూములను తిరిగి బాధితులకు అప్పగించే వరకు, 22 ఏ నిషేధిత జాబితా నుంచి సామాన్యుల భూములను తొలగించే వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడతామని ఆయన పునరుద్ఘాటించారు.

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి భూ బాధితులకు న్యాయం చేయాలని, 22 ఏ జాబితా పేరుతో చేస్తున్న వేధింపులను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసం కాకుండా, పేద రైతు కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు. అక్రమాలకు పాల్పడుతున్న ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ముగింపుగా, ప్రజా సమస్యలపై బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని, భూ బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయ సహాయం మరియు రాజకీయ మద్దతు అందిస్తుందని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ప్రభుత్వాలు తమ వైఖరిని మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



## చంపత్ రాయ్, అనిల్ మిశ్రాకు

# సిట్ క్లీన్‌చిట్

- అయోధ్య రామ మందిర విరాళాల కేసు లో కొనసాగుతున్న దర్యాప్తు
- మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌కు ఊరట
- మాజీ సభ్యుడు అనిల్ మిశ్రాకు కూడా క్లీన్‌చిట్
- ఇద్దరిపై ఎలాంటి నేరపూరిత తప్పిదం లేదన్న ఎస్ఐటీ
- ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి తుది నివేదిక సమర్పణ
- నివేదికను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకు అందజేత
- విరాళాల లెక్కింపులో అక్రమాలపై కొనసాగిన దర్యాప్తు
- జూన్‌లో పదవులకు రాజీనామా చేసిన చంపత్ రాయ్, అనిల్ మిశ్రా
- విరాళాల చోరీకి సంబంధించి ఎనిమిది మందిని నిందితులుగా గుర్తింపు
- లెక్కింపు, నగదు తరలింపు సిబ్బందిపైనే కేసు
- ఆరోపణలు నిరాధారమన్న చంపత్ రాయ్

**నేషనల్‌బ్యూరో, (సిరి న్యూస్):**

అయోధ్య రామ మందిర విరాళాల చోరీ కేసులో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, మాజీ సభ్యుడు అనిల్ మిశ్రాకు ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ) క్లీన్‌చిట్ ఇచ్చింది. విరాళాల చోరీకి సంబంధించి తుది దర్యాప్తు నివేదికను ఎస్ఐటీ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి సమర్పించింది. ప్రభుత్వం ఆ నివేదికను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకు అందజేసింది.

ఎస్ఐటీ నివేదిక ప్రకారం చంపత్ రాయ్, అనిల్ మిశ్రా పేర్లను నిందితుల జాబితాలో చేర్చలేదు. ఇద్దరి విషయంలోనూ నేరపూరిత తప్పిదం గుర్తించలేదని దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. మరోవైపు విరాళాల చోరీకి సంబంధించి ఎనిమిది మందిని నిందితులుగా గుర్తించినట్లు సమాచారం.

**జూన్‌లో రాజీనామా**

రామ మందిర విరాళాల లెక్కింపు, నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు వెలువడిన నేపథ్యంలో చంపత్ రాయ్, అనిల్ మిశ్రా జూన్‌లో తమ పదవులకు రాజీనామా చేశారు. అనంతరం ఇద్దరినీ ఎస్ఐటీ విచారించింది. విరాళాల సేకరణ, లెక్కింపు, భద్రత, బ్యాంకులో జమ చేసే ప్రక్రియకు సంబంధించిన వివరాలను దర్యాప్తు బృందం సేకరించింది. తొలుత వెలువడిన ఎస్ఐటీ దర్యాప్తు వివరాల్లో విరాళాల లెక్కింపు సమయంలో సిబ్బంది నగదును దాచుకుని బయటకు తీసుకెళ్లిన ఘటనలు గుర్తించినట్లు వెల్లడైంది. సీసీటీవీ దృశ్యాలను పరిశీలించిన దర్యాప్తు బృందం భద్రతా వ్యవస్థలో లోపాలను కూడా గుర్తించింది.

**ఎనిమిది మందిపై కేసు**

చివరి నివేదికలో చంపత్ రాయ్, అనిల్ మిశ్రాను నిందితులుగా చేర్చలేదు. విరాళాల లెక్కింపు, తరలింపు బాధ్యతల్లో ఉన్న ఎనిమిది మందిని నిందితులుగా గుర్తించినట్లు ఎస్ఐటీ నివేదికపై సమాచారం వెల్లడైంది. వారిపై ఇప్పటికే కేసులు నమోదు చేసి అరెస్టులు చేసినట్లు అధికారులు తెలిపారు.

**ఆరోపణలు నిరాధారమన్న రాయ్**

తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని చంపత్ రాయ్ గతంలోనే పేర్కొన్నారు. ఎస్ఐటీ నివేదిక ప్రభుత్వానికి సమర్పించిన తర్వాతే ఈ వ్యవహారంపై స్పందిస్తానని ఆయన తెలిపారు. తాజా నివేదికలో తన పేరు నిందితుల జాబితాలో లేకపోవడంతో ఆయనకు ఊరట లభించినట్లయింది.

అయితే ఈ కేసులో దర్యాప్తు పూర్తిగా ముగిసిందా, తదుపరి చట్టపరమైన చర్యలు ఏమిటనే అంశంపై సంబంధిత సంస్థల నిర్ణయాలు కీలకం కానున్నాయి. ఇదే సమయంలో రామ మందిర విరాళాల వ్యవహారంపై సుప్రీంకోర్టు కూడా ఎస్ఐటీ నుంచి స్థితిగతుల నివేదిక కోరిన నేపథ్యంలో తదుపరి పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

# భూమిలేని పేదలకు ఎకరం..

**మొదటిపేజీ తరువాయి**



ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కావచ్చు కానీ, పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి అంటే పంచప్రాణాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా పేదల అసైన్డ్ భూములనే లాక్కుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సోదరులు, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ, రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం దాదాపు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కుందని, ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లుగా పేదల అసైన్డ్ భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని సవాల్ విసిరారు.

రేవంత్ రెడ్డి 'మేకవన్నె పులి' లాంటి వారని... ఆయన చెప్పేది సామాజిక న్యాయం అయితే, చేసేది ఆటవిక న్యాయమని విమర్శించారు. కేబినెట్ తో పాటు ప్రభుత్వ సలహాదారులు, ఆర్టీఐ కమిషనర్ల నియామకాల వరకు బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అగ్ర వర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయం నడుస్తోందని మండిపడ్డారు.

# అన్యాయంగా ఓట్లను తొలగించారు

**మొదటిపేజీ తరువాయి**



అందుబాటులో ఉందని ప్రశ్నించారు.

**73 లక్షల ఓట్లు తొలగించారని ఆరోపణ**

రాష్ట్రంలో అకారణంగా 73 లక్షల ఓట్లను ఎన్నికల సంఘం తొలగించిందని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. మొత్తంగా 92 లక్షల ఓట్లు ప్రశ్నార్థకంగా మారాయని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో 73.39 లక్షల ఎన్‌యూమరేషన్ ఫారాలు 'అన్‌కలెక్టబుల్'గా నమోదైన అంశంపై ఇప్పటికే రాజకీయంగా వివాదం కొనసాగుతోంది.

డీలిమిటేషన్, పోలింగ్ కేంద్రాల మార్పు కారణంగా 2002 నాటి ఓటర్ల వివరాలు చాలా చోట్ల సరిపోలడం లేదని ఆయన అన్నారు. పాత జాబితాతో ముడిపెట్టకుండా పౌరులకు ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.

**ఎన్నికల సంఘంపై విమర్శలు**

కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీ మాదిరిగానే ఎన్నికల సంఘాన్ని కూడా తన జేబు సంస్థగా మార్చుకుందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. లక్షలాది మంది ఓట్లు తొలగించి ప్రజాస్వామ్య దేశమని ఎలా చెప్పగలమని ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల వివరాల్లో అనేక రకాల వ్యత్యాసాలను అధికారులు గుర్తిస్తున్న నేపథ్యంలో, 60 లక్షల మందికిపైగా ఓటర్లకు నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని కూడా ఇటీవల నివేదికలు వెలువడ్డాయి.

# కాగ్న జలాలతో యాలాలకు తాగ నీటి భరోసా.

- తాగునీటి సరఫరాకు రూ.110 కోట్ల నిధులు.
- చిల్లర రాజకీయాలు మానుకోండి.
- తాండూర్ ప్రజలు అన్ని గమనిస్తున్నారు.
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చొరవతో యాలాల మండలానికి శాశ్వతంగా తాగునీటి జలాలు.
- ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మనోహర్ అన్న నైజం.
- ప్రెస్ మీట్ లో యాలాల శ్రేణులు,మండల కాంగ్రెస్ బాస్.
- యాలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ యాదవ్.

**యాలాల ఆగస్టు 18(సిరి న్యూస్):**

కాగ్న జలాలతో యాలాల మండలానికి తాగునీటి భరోసా శాశ్వతంగా పరిష్కారం చూపేందుకు పెద్దలు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుర్వ మహిపాల్ యాదవ్ మంగళవారం తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ యాదవ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల సమయంలో తాండూరు పట్టణానికి కాఘ్న నది ద్వారా తాగునీరు అందిస్తామని ఇచ్చిన ఆమెని నిలబెట్టుకుని ఎమ్మెల్యే ప్రత్యేక అన్నారు. ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి దృష్టికి తీసుకెళ్లి, తాండూరు మున్సిపాలిటీకి కాకినాడ నది నుంచి తాగునీరు అందించే ప్రతిష్టాత్మక పథకానికి రూ. 110కోట్ల నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించాలని మైపాల్ పేర్కొన్నారు. అదేవిధంగా నూతనంగా నిర్మించనున్న పైప్ లైన్ ద్వారా యాలాల మండలంలోని సుమారు 14గ్రామాలకు తాగునీరు అందించేలా ప్రణాళిక రూపొందించేందుకు ఎమ్మెల్యే కృషి చేయడం మండల ప్రజలకు సంతోషకరమైన విషయం అన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమై గ్రామాల తలనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ప్రజల అవసరాలకు ప్రాధాన్య ఇవ్వడం అభివృద్ధిని గ్రామానికి చేరవేయడం ఇదే ఎమ్మెల్యే నాయకత్వానికి నిదర్శనం అన్నారు.

**తాండూర్ ప్రజలు అన్ని గమనిస్తున్నారు.**

ఇదే సమయంలో నిన్న జరిగిన ఒక నాయకుడి రోడ్ షోలో కొందరు యువకులు మాట్లాడిన మాటలు, చేసిన చిల్లర చేష్టలపై కూడా మహిపాల్ స్పందించారు. వారు మాట్లాడిన మాటలను మనం కూడా మాట్లాడగలం, కానీ మన నాయకుడు మనకు సంస్కార నేర్పించారు. కాబట్టి మనం ఆ స్థాయికి దిగజారి మాట్లాడడం మరి వారి నాయకుడు వారికి ఏ నేర్పించారు అన్నది తాండూర్ ప్రజలు గమనిస్తున్నారు అని పేర్కొన్నారు. పెద్దపెద్ద డీజిల్ లో పెట్టి, రెచ్చగొట్టి పాటలు వేస్తూ, చిల్లర మాటలు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న తాండూరు వాతావరణాన్ని భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, అయితే ప్రజా సమస్యలు , అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై ఉండాలి కానీ వ్యక్తిగత దూషణలు, చిల్లర మాటలు, రెచ్చగొట్టి కార్యక్రమాలుగా ఉండకూడదని సూచించారు. తాండూరును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే మన లక్ష్యం. ప్రశాంతంగా ఉన్న తాండూరులో మళ్లీ అల్లర్లు భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలను ప్రజలు సహించరు అని స్పష్టం చేశారు. నిన్న జరిగిన అల్లరి చిల్లర చేష్టలను తాండూర్ ప్రజలు గమనించారని ఇకనైనా పద్ధతి మార్చుకొని ప్రజా సమస్యలపై మాట్లాడాలని అభివృద్ధి కోసం పోరాడాలని సూచించారు.



**చిల్లర రాజకీయాలు మానుకోండి**

ప్రజా సమస్యలపై మాట్లాడండి. అభివృద్ధిపై పోరాడండి. తాండూర్ ప్రజలు అన్ని గమనిస్తున్నారు.తీర్పు కూడా ప్రజలదే.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు అనిల్ భీమ్ శెట్టి,సీనియర్ నాయకులు కే.అమృతప్ప,పవన్ కుమార్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,రాజు,మల్లయ్య, నర్సింములు,సత్యనారాయణ రెడ్డి,నర్సింలు,మొగులయ్య, సతీష్,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పాపన్న జయంతి వేడుకల్లో వారాల వినోద్ కుమార్

- 376 ఏళ్ల తర్వాతా పాపన్న పోరాట స్ఫూర్తి పదిలమే!

**కుత్బుల్లాపూర్,ఆగస్టు 18 (సిరి న్యూస్):**

సామాజిక అసమానతలకు ఎదురొడ్డి, ఆత్మగౌరవం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు.ఆయన 376వ జయంతి సందర్భంగా కౌండిన్య మహాముని సంఘం ఆధ్వర్యంలో సాయిబాబా నగర్ డివిజన్ సూరారం కాలనీ తెలుగు తల్లి నగర్ లో నివాళుల కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వారాల వినోద్ కుమార్,రాజ్ కుమార్ ముదిరాజ్ హాజరై పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ కేవలం ఒక చారిత్రక వ్యక్తి కాదని, అణగారిన వర్గాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిన ప్రజా యోధుడని అన్నారు. హక్కుల కోసం ప్రశ్నించే ధైర్యం,సమాజం కోసం నిలబడే తత్వం ఆయన నుంచి నేర్చుకోవాల్సిన అంశాలని పేర్కొన్నారు.

జయంతి వేడుకలను కేవలం పూలమాలల కార్యక్రమంగా కాకుండా పాపన్న గౌడ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే చైతన్య కార్యక్రమాలుగా నిర్వహించాలని నాయకులు సూచించారు. ముఖ్యంగా యువత ఆయన పోరాట చరిత్రను తెలుసుకుని సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కౌండిన్య మహాముని సంఘం అధ్యక్షులు ఎం.ఎస్.గౌడ్తో పాటు శివ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,రమణ గౌడ్, కంజు శ్రీనివాస్,టెంట్ వెంకటేష్,రాజు,అర్జున్ గౌడ్,పట్నం పవన్,దుర్గారావు,తారాసింగ్, వేణు ముదిరాజ్,జై సింహారెడ్డి, లక్ష్మణ్,రామకృష్ణ,కిట్టు గౌడ్, సత్యనారాయణ గౌడ్,గట్టు అశోక్,నరసింహ గౌడ్,సాయి గౌడ్,నటరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# అల్లాపూర్ వాసులకు అవస్థలు.

- ప్రధాన రహదారిపై పారుతున్న మురుగు,పొలం నీరు.
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు.
- దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- ప్రమాదాలకు దారితీస్తున్న రహదారిపై నీటి ప్రవాహం

**తాండూర్,ఆగస్టు 18 (సిరి న్యూస్):**

అల్లాపూర్‌లో ప్రధాన రహదారిపై నీరు పారుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం,మురుగు నీటి ప్రవాహానికి సరైన మార్గం లేకపోవడంతో రహదారిపైనే నీరు నిలిచి,ప్రవహిస్తున్న పరిస్థితి నెలకొంది.

ప్రధాన రహదారిపై నీరు పారుతుండటంతో వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ద్విచక్ర వాహనదారులు జారిపడే ప్రమాదం ఉండటంతో పాటు, నీరు చుట్టుపక్కల ప్రాంతాలకు చేరి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు కావడంతో దుర్వాసన వెదజల్లుతూ పరిసరాల ప్రజలకు అసౌకర్యంగా మారుతోంది.

**పట్టించుకోని అధికారులు..**

సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాత్కాలికంగా నీటిని తొలగించడం కంటే, డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేసి నీటి ప్రవాహానికి శాశ్వత మార్గం కల్పించాలని వారు కోరుతున్నారు.

**ప్రజాప్రతినిధుల చొరవ ఏదీ..?**

ప్రధాన రహదారిపైనే ఈ పరిస్థితి నెలకొన్నప్పటికీ సంబంధిత ప్రజాప్రతినిధులు,అధికారులు స్పందించకపోవడంపై గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని వారు పేర్కొంటున్నారు.

**శాశ్వత పరిష్కారం కావాలి**

అల్లాపూర్ ప్రధాన రహదారిపై నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు,రహదారిపై ఉన్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. లేదంటే వర్షాలు పెరిగే కొద్దీ పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చిన్నారెడ్డి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి.

- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఫిర్యాదు

**వనపర్తి,ఆగస్టు 18 (సిరి న్యూస్):**



కాంగ్రెస్ పార్టీపై రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే వెంట వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, ఎనిమిది మండలాల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మార్కెట్ యార్డు పాలకవర్గం, సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గాంధీభవన్‌కు చేరుకుని తమ అభ్యంతరాలను టీపీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తమకు కేవలం రాజకీయ పార్టీ కాదని, కన్నతల్లి లాంటిదని అన్నారు. అలాంటి పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం, కాంగ్రెస్ పార్టీ డబ్బులకు అమ్ముడుపోయిందంటూ వ్యాఖ్యానించడం పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని పేర్కొన్నారు. పార్టీ కోసం ఏళ్లుగా పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తల మనోభావాలను ఇలాంటి వ్యాఖ్యలు దెబ్బతీస్తాయని అన్నారు. పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో నాయకుల మధ్య విభేదాలు సృష్టించేలా, కార్యకర్తలను నిరుత్సాహపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి క్రమశిక్షణాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

**విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం**

ఎమ్మెల్యే మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించారు. చిన్నారెడ్డి వ్యాఖ్యలపై విచారణ జరిపి పార్టీ పెద్దలతో చర్చించిన అనంతరం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీలో ప్రతి నాయకుడికి అభిప్రాయం వ్యక్తం చేసే హక్కు ఉన్నప్పటికీ, పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా, నాయకత్వాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసినట్లు నాయకులు తెలిపారు. పార్టీ క్రమశిక్షణను కాపాడుతూ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,మున్సిపల్ ప్రజాప్రతినిధులు,మండల, పట్టణ అధ్యక్షులు, మార్కెట్ యార్డు పాలకవర్గ సభ్యులు,సర్పంచులు, కౌన్సిలర్లు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

- హత్యగా భర్త ఆందోళన

**మొయినాబాద్,ఆగస్టు 18(సిరి న్యూస్):**

మొయినాబాద్ మండల పరిధిలో ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. చిన్నమంగళారం గ్రామానికి చెందిన వల్లూరి మల్లమ్మ (45) ఈ నెల 15న తన అన్న యాత్రకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరింది. మంగళవారం (ఆగస్టు 18) ఉదయం రెడ్డిపల్లి గ్రామ పాఠశాల వెనుక ఉన్న ఖాళీ స్థలంలో ఆమె విగతజీవిగా పడి ఉన్నట్లు సర్పంచ్ మాణిక్యం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి వెళ్లి చూడగా మల్లమ్మ రెండు చేతులు ముడుచుకుని, ముఖంపై రక్తపు మరకలతో అనుమానాస్పదంగా పడి ఉంది. ఇది ముమ్మాటికీ హత్యేనని, తన భార్య మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని భర్త శివయ్య మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాలలో దర్యాప్తు జరుపుతున్నారు.



# సమాజ నిర్మాణంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర కీలకమే...



పి.వి.రావు
సీనియర్ జర్నలిస్ట్
9010153065





క్షణాల్లో మారిపోయే సంఘటనలను సరైన సమయంలో బంధించటం అన్నది ఫోటో జర్నలిస్టులకు సవాల్ గా ఉంటుంది. మానసిక ఒత్తిడి ంచుతుంది. రాస్తారోకోలు, ధర్నాలు ,రకరకాల రసనలు జరుగుతున్న సందర్భంలో , ఆ నిరసనలు టు దారితీస్తాయోనని క్షణక్షణం పరిశీలనలో ంచుకుంటూ చూపుడువేలును కెమెరా పై పెట్టి క్ 'అనిపించేందుకు సిద్ధంగా ఉంటాడు. కెమెరాకు న్నుగా మారి ముందూ వెనుక చూసుకోకుండా యుద్ధరంగంలో సైనికునిలా మారిపోతాడు. అట్లా ంటూ ఆ ఘటనను పట్టిచూపే ఫోటోను బంధించి నకందిస్తాడు. ఇప్పుడు వృత్తిపరమైన ఫోటో ర్నలిస్ట్ లకు స్మార్ట్ ఫోన్ల ప్రభావం,ఏ.ఐ తో బ్బందులు ఎదురవుతున్నాయి. ప్రపంచ ఫోటోగ్రఫీ నోత్సవం సందర్భంగా ఫోటో జర్నలిజం ఎదిగిన రు ,ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్ళను ఒకసారి రిశీలిద్దాం. 1880 లో పత్రికలలో వ్యాసాలతో టు నేరుగా ఫోటోలను ముద్రించే సాంకేతిక రిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది.ఇది ఫోటో ర్నలిజానికి పునాది వేసిందని చెప్పుకోవచ్చు. ాసిన వాటిని అర్ధంచేసుకోవాలంటే చదవడం ావాలి కానీ! ఫోటో మాత్రం ఏ చదువు లేకున్నా ంతా అర్ధం చేయిస్తుంది.లక్ష మాటలు చెప్పలేని షయాన్ని ఒక్క ఫోటో చెప్పేస్తుంది. అందుకే ఫోటో ర్నలిజానికి ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికీ ఆదరణ గ్గలేదు. ఒక ఫోటో జర్నలిస్ట్ సమాజం పట్ల బాధ్య ాయుతంగా, నిజాయితీగా మరియు ానవత్వంతో ఉండాలి. సమాజంలో జరిగే ాస్తవాలను ఎలాంటి వక్రీకరణలు లేకుండా దృశ్య ాపంలో ప్రజల ముందుంచడమే వారి ప్రధాన ర్తవ్యంగా భావించాలి.ప్రింట్ మీడియా డిపోవడం ,ప్రకటనల రాబడి అంతగా ేకపోవడం ,సోషల్ మీడియా ప్రభావం ఇప్పుడు ోటో జర్నలిస్టుల మీద అమితంగా పడుతోంది. మెరాను కనిపెట్టి ప్రపంచ మానవాళికి ఒక అద్భుత ానుక ఇచ్చిన లూయిస్ డాగ్యురే జన్మదినోత్సవాన్ని ేతి ఏటా ఆగస్టు 19 ని ప్రపంచ ఫోటోగ్రఫీ నోత్సవంగా జరుపుకుంటాం.ఫోటో ఇప్పుడు ర్వాంతర్యామి. కలంపట్టి రాసే జర్నలిస్ట్ ,కెమెరా ట్టి దృశ్యంగా వార్తను మల్చే ఫోటో జర్నలిస్టులు ప్పుడు కృత్రిమ మేధ ,సోషల్ మీడియా వెల్లువతో ాన్ని ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోక తప్పని రిస్థితి ఏర్పడింది. ప్రపంచ వ్యాప్తంగా ఫోటో జర్న జానికి ఆదరణ పెరుగుతుందే తప్ప తగ్గదు. 848 లో ఫ్రాన్స్ విప్లవ సమయంలో తీసిన బారికేడ్ల ఫోటోను మొదటి " న్యూస్ ఫోటోగా " చరిత్ర చెపుతోంది. ఇక అప్పటి నుంచి ఈ 178 సంవత్సరాల చరిత్రలో ఫోటో జర్నలిజం సమాచార రంగంలో ఎంతో కీలకంగా మారింది.ఇక ఆ తర్వాత 1925 లో ' లైకా 'అనే చిన్న 35 ఎం.ఎం.కెమెరా మార్కెట్ లోకి వచ్చింది.దీంతో ఫోటో జర్నలిజంలో వేగం పెరిగింది. సులభంగా ఫోటోలను తీసి పత్రికలకు అందివ్వడం మొదలు పెట్టారు. 1930-50 మధ్య కాలాన్ని ఫోటో జర్నలిజానికి స్వర్ణ యుగం అని చెప్పుకోవచ్చు. లైఫ్ , లుక్ , లాంటి అంతర్జాతీయ పత్రికలు కేవలం ఫోటోలతోనే కథనాలను ప్రచురించి పాఠకులకు దగ్గరయ్యాయి. రోజర్ ఫెంటన్ అనే ఫోటో జర్నలిస్ట్ మొట్టమొదటి సారిగా యుద్ధరంగంలోకి వెళ్ళి ఫోటోలు తీశాడు. యుద్ధ భూమి ఎట్లా ఉంటుందో ఆయన తొలిసారిగా ప్రపంచం ముందుంచాడు. 1853 నుంచి మూడేండ్ల పాటు ఆయన తన ప్రాణాలకు తెగించి క్రిమియన్ యుద్ధాన్ని మన కళ్ళకు కట్టినట్లు చూపించాడు. ఇక బాంబు దాడివల్ల ఒంటిపై బట్టలు కాలిపోగా భయంతో ఏడుస్తూ పరిగెడుతున్న తొమ్మిదేళ్ళ కిమ్ ఫుక్ అనే బాలిక ఫోటోను నిక్ ఉట్ 1972 లో తీశాడు.ఈ ఒక్క ఫోటో సామ్రాజ్యవాద అమెరికాను గడగడలాడించింది.వియత్నాం తో తక్షణమే యుద్ధాన్ని ఆపాలని అమెరికాలో నిరసనలు వెల్లువెత్తాయి.ఒక రకంగా చెప్పాలంటే నిక్ ఉట్ ఫోటో యుద్ధాన్ని ఆపిందనే చెప్పుకోవాలి.దీంతో ఒక ఫోటో జర్నలిస్ట్ సత్తా ప్రపంచానికి మొదటిసారిగా తెలిసింది. ప్రాంతాలు వేరైనా ,భాషలు వేరైనా ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి సందర్భాలు ఎన్నో ఎన్నెన్నో. ఇక మన భారతదేశంలో ఫోటో జర్నలిస్టు అంటే రఘురాయ్ గుర్తుకొస్తారు.ఒకరకంగా చెప్పాలంటే భారతదేశంలో ఆధునిక ఫోటో జర్నలిజానికి రఘురాయ్ పితామహునిగా చెప్పుకుంటారు.సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన ఈయన తన అన్న ప్రభావంతో ఈ రంగంలోకి అడుగుపెట్టారు. ఎనభై మూడవ ఏట ఈ ఏడాది ఏప్రిల్ 26 న ఆయన అరవై ఏండ్ల ఫోటో జర్నలిజపు ప్రయాణాన్ని ముగించుకుని శాశ్వత నిద్రలోకి వెళ్ళిపోయారు. గత ఆరు దశాబ్దాలుగా భారతదేశ సామాజిక, రాజకీయ, మరియు సాధారణ ప్రజల జీవితాలను తన కెమెరాతో అద్భుతంగా ఆవిష్కరించారు.1984 లో భోపాల్ గ్యాస్ దుర్ఘటన జరిగిన యూనియన్ కార్బైడ్ గ్యాస్ లీక్ విపత్తును రఘు రాయ్ అత్యంత హృదయ విదారకంగా రికార్డ్ చేశారు.కళ్ళు తెరిచి ఉన్న ఒక పసిబిడ్డను మట్టిలో పూడ్చిపెడుతున్న దృశ్యం ప్రపంచాన్ని కుదిపేసింది. ఈ ఒక్క ఫోటో పారిశ్రామిక నిర్లక్ష్యానికి, మానవ వేదనకు ప్రపంచవ్యాప్త చిహ్నంగా మారింది. గ్యాస్ ప్రభావంతో ఎన్నో రుగ్మతలకు గురైన వారిని, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల కష్టాలను ఆయన సిరీస్‌గా డాక్యుమెంట్ చేశారు. ఒకరకంగా చెప్పాలంటే భారతదేశపు ఆత్మను తన కెమెరాతో బంధించిన మనకాలపు మహోన్నత ఫోటో జర్నలిస్ట్ రఘురాయ్.తన జీవిత కాలంలో 50 కి పైగా ఫోటో పుస్తకాలను ప్రచురించారు ఇక సునీల్ జనహ్ ,పాల్ లూయిస్ లుకూడా ఫోటో జర్నలిజాన్ని కొత్తపుంతలు తొక్కించారు.కేవలం వార్తల కోసం కాకుండా చరిత్రను నిర్మించే కోణంలో ఫోటోగ్రఫీ ని ఒక రాజకీయ,సామాజిక ఆయుధంగా మల్చుకున్నారు. బెంగాల్ కరవు ,తెభాగా పోరాటం , అనేక కార్మికోద్యమాల తీవ్రతను సునీల్ జనహ్ ఫోటోలు ప్రపంచానికి చాటాయి.కార్మికుల ,శ్రామికుల జీవితాల్లోని వాస్తవికతకు ఈయన ఫోటోలు ప్రతిబింబాలుగా నిల్చాయి. ఇక పాల్ లూయిస్ ఫోటోలు దేశంలోని గిరిజన,రైతాంగ పోరాటాలను ,పెట్టుబడిదారీ విధానాల వల్ల నలిగి పోతున్న పేదల వేదనను పట్టి చూపాయి. మరి మన తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ ల చరిత్రా తక్కువేమీ కాదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో వీరి పాత్ర వెలకట్టలేనిది. ఒక చారిత్రక ఘట్టాన్ని తెలంగాణ ఫోటో జర్నలిస్టులు తనివితీరా తమ కెమెరాతో రికార్డ్ చేసి మన ముందుంచారు.జర్నలిస్ట్ లు రాసిన వార్తలు ,నాయకుల ఉపన్యాసాలు ,కళాకారుల ఆట పాటలకు ఏమాత్రం తీసిపోని కృషి వీరిది. మిలియన్ మార్చ్ , సాగరహారం , ఛలో అసెంబ్లీ ,సడక్ బంద్ , రైల్ రోకో ,రాస్తారోకో అన్నింటికీ మించి వంటావార్పు, ఇలా నిరసన ఏదైనా పొద్దున్నే పత్రికల్లో ఫోటోలు చూసిన పాఠకుల్లో ఉద్యమ తీవ్రతను పెంచాయనడంలో ఏమాత్రం సందేహం లేదు.నిలువెల్లా కాలి బూడిదైపోయిన శ్రీకాంతా చారి ఫోటో చూసి యావత్ తెలంగాణా చలించిపోయింది ,కన్నీరుమున్నీరైంది. ఇలా ఆనాటి ఉద్యమ ఘట్టాలను ఫోటోల రూపంలో నేటికి మన ముందు సజీవంగా ఉంచారంటే అది మన ఫోటో జర్నలిస్ట్ ల ఘనతే. ఇప్పుడు ఫోటో జర్నలిస్ట్ ల భవిష్యత్ అనేక సవాళ్ళతో కూడుకుని ఉన్నది. కృత్రిమ మేధ సృష్టిస్తున్న చిత్రాల కాలంలో నిజమైన ,విస్వసనీయమైన ఫోటోలకు విలువ పెరిగింది. వృత్తి పరంగా ఎదుర్కొంటున్న సమస్యలే కాక ,ఆర్థికంగా నిలదొక్కుకునే మార్గం , ఫోటో జర్నలిస్ట్ లను కాపాడుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. పేరు గొప్పే కానీ జీవనం దుర్భరంగా ఉంది వీరిది. సమస్యలు ఎన్ని ఉన్నా వృత్తి నిబద్ధతను మాత్రం వీడకుండా ముందుకు సాగాలి. సమాజ నిర్మాణంలో మీ పాత్రను మీరు పోషించాల్సిందే. ఇది సమాజం మీపై పెట్టిన బాధ్యత అనుకోండి. సమాజంలో జరిగే వింతలు విశేషాల కంటే , నాయకుల సభలు సమావేశాల కంటే, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన దృష్టి నిలపాల్సిన సందర్భం ఇది అని గుర్తించండి. వ్యవసాయ రంగంలో మహిళలు పడుతున్న కష్టం , మైనింగ్ లో కార్మికుల బాధలు,ఇటుక బట్టీలలో నలిగిపోతున్న బాల్యం , మురికి వాడల్లో చితికిపోతున్న బతుకులు ,వీధి వ్యాపారుల వెతలు ఇలా సహస్ర వృత్తుల్లో సమస్యలు పోగుపడి ఉన్నాయి. వీటిపై కెమెరా కన్ను పడాలి.సమాజాన్ని అత్యంత ప్రభావితం చేయగల శక్తివంతులైన ఫోటో జర్నలిస్ట్ లు మరింత స్ఫూర్తితో ముందుకు సాగాలి , మంచి సమాజ నిర్మాణంలో మీ వంతు కృషిని మీరు చేయాలి.

## సంగారెడ్డిలో పాస్ పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటు దిశగా అడుగులు వేయడం శుభపరిణామం

### యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్





डॉ. पेम्मासानी चंद्र शेखर
Dr. Pemmasani Chandra Sekhar

राज्य मंत्री
संचार एवं ग्रामीण विकास मंत्रालय
भारत सरकार
Minister of State for Communications and Rural Development
Government of India

17 AUG 2026
Dy.No. 161006 3/MOS(C&RD)/VIP/2026

Dear Shri Raghunandan Rao Madhavaneni Ji,

I am in receipt of your D.O. letter No. Lr.No.753/MP-MEDAK dated 12.08.2026 regarding upgradation of Sangareddy Head Post Office to a Model Post Office with a specialized Parcel Handling Unit and Post Office Passport Seva Kendra (POPSK).

Above matter has been referred to the concerned Department.

With regards,

Yours sincerely,

ISSUED

(Dr. Pemmasani Chandra Sekhar)

Shri Raghunandan Rao Madhavaneni,
Hon'ble Member of Parliament (Lok Sabha),
Villa No. 1005, Mallikharjuna Krinns Villas,
Puppalaguda, Gandipet Mandal,
Ranga Reddy District, Hyderabad, Telangana – 500032.

Office : Room No. 102, Sanchar Bhawan, 20, Ashoka Road, New Delhi - 110 001
Tel. : (O) +91-11-23372414, 23342565
Room No. 301, Dak Bhawan, Sansad Marg, New Delhi-110 001
Tel. : (O) +91-11-23096269, 23096270 E-mail : mosc-office@gov.in

**పటాన్ చెరు, ఆగస్టు 18, (సిరి న్యూస్):**

సంగారెడ్డి పట్టణం లో ప్రధాన తపాలా కార్యాలయాన్ని ఆదర్శ తపాలా కార్యాలయంగా ఆధునీకరించడం తో పాటు, ప్రత్యేక పార్సెల్ నిర్వహణ విభాగం, పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై కేంద్ర సమాచార, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ స్పందించి, సంబంధిత శాఖకు పంపడం శుభ పరిణామమని యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ అన్నారు. యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ సంయుక్తంగా మాట్లాడుతూ, సంగారెడ్డిలో పాస్ పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలన్న ప్రజల డిమాండ్ పై గతంలో ప్రజలు, విద్యార్థులు, యువత నుంచి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ కి, అలాగే ఈ అంశంపై చొరవ తీసుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాధవనేని కి యువజన సంఘాల సమితి తరపున మెట్టు శ్రీధర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డిలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటైతే జిల్లాలోని విద్యార్థులు, విదేశాలకు వెళ్లే యువత, సాధారణ ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం తగ్గి స్థానికంగానే పాస్‌పోర్ట్ సేవలు పొందే అవకాశం కలుగుతుందని మెట్టు శ్రీధర్అ న్నారు.

## అంగన్వాడీ టీచర్ నియామకాలకు సర్టిఫికెట్ల పరిశీలన

**రాజన్న సిరిసిల్ల ఆగస్టు18** జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు అంగన్వాడీ టీచర్ పోస్టుల నియామకానికి సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజం తెలిపారు. వేములవాడ ప్రాజెక్టులో 12 పోస్టులకు 350 దరఖాస్తులు రాగా, ఆగస్టు 18, 19 తేదీల్లో షెడ్యూల్ ప్రకారం సీడీపీఓ కార్యాలయంలో పరిశీలన నిర్వహిస్తారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులు తీసుకురావాలి. సిరిసిల్ల ప్రాజెక్టులో 43 ఖాళీలకు 1,125 దరఖాస్తులు వచ్చాయి.

## బహుజన చక్రవర్తి పాపన్నగౌడ్





- **సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ జీవిత చరిత్ర బావి తరాలకు అందించాలి.**
- **చైతన్యానికి స్ఫూర్తి నిచ్చిన పోరాట యోధుడు సర్వాయి.**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**మెదక్ ఆగష్టు,18(సిరి న్యూస్)**

బహుజన నాయకుడు, పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను భావితరాలకు తెలిసేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతిని పురస్కరించుకుని పసుపులేరు ఒడ్డున రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పూలమాలలు వేశారు. బి.సి.అధికారులు, బి.సి.కులసంఘాలు, ఇతర కులసంఘ నాయకులతో బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా కవులు, కళాకారులకు నిలయమని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర రచించి భావితరాలకు పుస్తక రూపంలో అందించాలన్నారు. అణగారిన వర్గాల, శ్రమజీవుల కష్టాన్ని దోచుకునే వారిని ఎదిరించి పోరాడి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపించిన మహనీయుడని కొనియాడారు. చైతన్యానికి స్ఫూర్తి నిచ్చిన పోరాట యోధుని గాధలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఉపేందర్, బీసీ వెల్ఫేర్ సహాయ అధికారి గంగా కిషన్, ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ , నరసింహారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్, బిసి కుల సంఘ ప్రతినిధులు దామోదర్ గౌడ్ , జనార్దన్ గౌడ్ , కృష్ణగౌడ్ , లక్ష్మీనారాయణ గౌడ్ సురేందర్ గౌడ్,ఇతర కుల సంఘాల ప్రతినిధులు బీసీ సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

- **బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం**
- **గొల్లపల్లి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్**



**కొండాపూర్, ఆగస్టు 18 (సిరి న్యూస్ ):**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని గొల్లపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం, సమాన హక్కులు, స్వేచ్ఛ లభించాలనే లక్ష్యంతో పాపన్న గౌడ్ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయిందన్నారు. ప్రజల కోసం ధైర్యంగా నిలబడిన ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బాలా గౌడ్, అనంతయ్య గౌడ్, వెంకట్ గౌడ్, అనంతరములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు







- **పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టండి**
- **సెప్టెంబర్ లో పోచారం, లకడారం సబ్ స్టేషన్ల ప్రారంభం**
- **రూ.75 కోట్ల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష**
- **పారిశుధ్యం, మంచినీరు, విద్యుత్, వీధి దీపాలకు అత్యంత ప్రాధాన్యత**
- **క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కరించాలి**

**పటాన్ చెరు, ఆగస్టు 18, (సిరి న్యూస్):**

అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావు లేదని.. నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించబోమని.. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిర్ణీత సమయంలో పూర్తి చేయవలసిన గురుతర బాధ్యత తమపై ఉందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో అధికారులు, కాంట్రాక్టర్లు పూర్తి బాధ్యతతో పనిచేయాలని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, విద్యుత్, విద్య, నీటిపారుదల, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారుల సంస్థ తదితర శాఖల అధికారులతో విస్తృతంగా సమీక్షించారు. ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, గుమ్మడిదల, గడ్డ పోతారం మున్సిపాలిటీల పరిధిలో సుమారు రూ.75 కోట్లతో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు. ప్రతి పనికి నిర్దేశిత గడువు నిర్ణయించుకొని, ఆ గడువులోగా పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

**పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై కొరడా**

టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ పనులు ప్రారంభించ కుండా కాలయాపన చేస్తున్న కాంట్రాక్టర్లపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రజల కోసం మంజూరైన నిధులు కార్యాలయాల ఫైళ్లలో ఉండటానికి కాదు.. ప్రజలకు ఉపయోగపడే పనులుగా మారాలి" అని అన్నారు. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు వారిని బ్లాక్ లిస్ట్‌లో చేర్చాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే వారి స్థానంలో కొత్త కాంట్రాక్టర్లను ఎంపిక చేసి పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. క్షేత్ర:స్థాయిలోనే అసలైన సమస్యలు తెలుస్తాయి అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలను స్వయంగా గుర్తించినప్పుడే వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించగలమని అన్నారు.

**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి**

అమీన్పూర్, పటాన్ చెరు సర్కిళ్ల పరిధిలో పారిశుధ్య పరిస్థితులపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చెత్త సేకరణ, తరలింపులో సంబంధిత రాంకీ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. వర్షాకాలంలో చెత్త పేరుకుపోవడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. చెత్త సేకరణలో ఒక్క కాలనీ కూడా నిర్లక్ష్యానికి గురి కాకూడదని, రాంకీ సంస్థ పనితీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది, డిప్యూటీ కమిషనర్లు ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి కాలనీలో పచ్చదనం, పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని స్పష్టం చేశారు.

**ప్రతి వీధిలో వెలగాల్సిందే వీధిదీపం**

నూతన కాలనీలు, బస్తీల్లో వీధి దీపాల సమస్యపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి వీధిలో వీధిదీపాలు వెలిగే లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త వీధిదీపాలు ఏర్పాటు చేయడంతో పాటు పనిచేయని లైట్లను వెంటనే మరమ్మతు చేయాలని సూచించారు.

**కొత్త కాలనీలకు మౌలిక వసతులు,**

ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, గుమ్మడిదల, గడ్డ పోతారం మున్సిపాలిటీల్లో వేగంగా విస్తరిస్తున్న నూతన కాలనీల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మంచి నీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, యూజీడీ, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో చెరువుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని కమిషనర్ వెంకట కిషన్ ను ఆదేశించారు. జాతీయ రహదారుల సంస్థ అధికారులు మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం**

పటాన్ చెరు మండలంలోని మూడు గ్రామాలు, గుమ్మడిదల మండలంలోని ఎనిమిది గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్లు, యూజీడీ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత క్రమం రూపొందించాలని, నిధుల కొరత ఏర్పడితే సీఎస్ఆర్ ద్వారా అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**సెప్టెంబర్ లో సబ్ స్టేషన్ల ప్రారంభం**

పటాన్ చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం, లకడారం ప్రాంతాల్లో నిర్మించిన నూతన సబ్‌స్టేషన్ల ను సెప్టెంబర్ లో ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో లో-వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావు ను ఆదేశించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా పవర్ ట్రాన్స్ ఫార్మర్లు, అదనపు సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

**క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలలకు నిధులు**

;పటాన్ చెరు, అమీన్పూర్ సర్కిళ్ల పరిధిలో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు ఆధునిక వసతులు కల్పించడమే లక్ష్యమన్నారు. పింఛన్లపై ప్రజలకు అవగాహన కల్పించాలి. చేయూత పింఛన్లకు సంబంధించిన అంశాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్, మంచినీరు, పరిశుభ్రత, ప్రజలకు అత్యవసరమైన ఈ మూడు అంశాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించినప్పుడే నిజమైన ప్రజాపాలన అందించినట్లు అవుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు జనార్ధన్, కుమార్ గౌడ్, ప్రమీల, సుష్మ, సుమలత, డిప్యూటీ కమిషనర్లు ప్రదీప్ కుమార్, జ్యోతి రెడ్డి, నీటిపారుదల శాఖ ఈఈ భీమ్, డీఈ బాల గోపాల్, ఎంపీడీవోలు యాదగిరి, ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్లు వెంకట కిషన్, అజయ్ రెడ్డి, తాన్య, దశరథ్, నరేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావు, ఇంజనీరింగ్ ఈఈ సురేష్, డీఈలు కృష్ణవేణి, సురేష్, మండల విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భిన్న దృక్కోణాల ద్వారా మానసిక సవాళ్లను పరిష్కరించాలి





**గీతం సదస్సులో అభిప్రాయపడ్డ సైకాలజీ నిపుణులు**

**పటాన్ చెరు, ఆగస్టు 18, (సిరి న్యూస్);**

మానసిక పరిశోధన, విస్తరిస్తున్న పరిధిని, క్లిష్టమైన మానవ, సామాజిక సవాళ్లను అంతర్-విభాగ దృక్కోణాల ద్వారా పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉందని మానసిక శాస్త్ర నిపుణులు అభిప్రాయపడ్డారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో 'అనిశ్చితి కాలంలో మనస్తత్వ శాస్త్రం: అంతర్-విషయ దృక్పథం, ఆవిష్కరణ, ప్రభావం' అనే అంశంపై రెండు రోజుల సదస్సును 17-18 తేదీలలో నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని అప్లైడ్ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సు హైబ్రిడ్ పద్ధతిలో జరిగింది. ఇందులో మనస్తత్వశాస్త్రం, దాని అనుబంధ విభాగాలకు చెందిన పరిశోధకులు, విద్యావేత్తలు, నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనిశ్చితి అనేది వ్యక్తిగత జీవితాలు, కార్యాలయాలు, విద్య, ఆరోగ్యం, సాంకేతికత, సమాజాన్ని అంతకంతకూ ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో, వేగంగా మారుతున్న ఈ వాస్తవాలను మనస్తత్వ శాస్త్రం ఎలా స్పందించగలదో పరిశీలించడానికి సైకాన్ '26 ప్రయత్నించింది. ఈ సదస్సు సమకాలీన మనస్తత్వ శాస్త్ర పరిశోధన, బోధన, ఆచరణ పై విభిన్న దృక్కోణాల ను ఒకచోట చేర్చి, అంతర్-విభాగ సంభాషణకు ఒక వేదికను కల్పించింది. ఈ సదస్సులో క్లినికల్ సైకాలజీ, సైకోఅనాలిసిస్, సైకోఅనలిటిక్ సైకోథెరపీ, ఆర్గనైజేషనల్ సైకాలజీ, ఎడ్యుకేషనల్ సైకాలజీ, సోషల్ సైకాలజీ, లీగల్-ఫోరెన్సిక్ సైకాలజీ, కాగ్నిటివ్-ఎక్స్‌పెరిమెంటల్ సైకాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైకాలజీ, హెల్త్ సైకాలజీ, టెక్నాలజీ-ఏఐ వంటి అనేక రంగాలకు సంబంధించిన పరిశోధన పత్రాలను సమర్పించారు. Lబెర్లిన్ లోని మాక్స్ ప్లాంక్ ఇన్ స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్ మెంటుకు చెందిన సెంటర్ ఫర్ అడాప్టివ్ బిహేవియర్ అండ్ కాగ్నిషన్ (ఏబీసీ) డైరెక్టర్ డాక్టర్ గెర్డ్ గిగెరెంజర్ కీలకోపన్యాసం చేశారు. ఆయన భాగస్వామ్యం ఈ సదస్సుకు ఒక అంతర్జాతీయ దృక్కోణాన్ని తీసుకొచ్చింది. అనిశ్చిత వాతావరణంలో మనస్తత్వ శాస్త్రం, నిర్ణయాలు తీసుకోవడం, మానవ ప్రవర్తనపై చర్చలకు నాంది పలికింది. ఈ సదస్సులో మనస్తత్వ శాస్త్రం, దాని అనుబంధ రంగాలలోని విభిన్న విభాగాలకు చెందిన ప్రముఖ వక్తలు కూడా పాల్గొన్నారు. వారిలో కోల్‌కతాలోని ప్రదీప్ సెంటర్ ఫర్ ఆటిజం మేనేజ్ మెంట్ డైరెక్టర్, సైకాలజిస్ట్ డాక్టర్ మల్లికా బెనర్జీ; కలకత్త విశ్వవిద్యాలయం, సైకాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ అనిందితా చౌధురి; ముంబై విశ్వవిద్యాలయం, అనువర్తిత మనస్తత్వశాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ వివేక్ బెల్హేకర్; క్లినికల్ సైకాలజిస్ట్, ఇన్నర్ హొరైజన్స్ వ్యవస్థాపకురాలు సుజాత అమేయ తదితరులు మనస్తత్వ శాస్త్రంలోని సమకాలీన ప్రశ్నలతో మమేకమయ్యేలా పండితోపన్యాసాలు, చర్చల ద్వారా ఇందులో పాల్గొన్న వారికి తోడ్పడ్డారు. సైకాన్ '26 విద్యార్థులకు, పరిశోధకులకు వారి పరిశోధనలను ప్రదర్శించడానికి, సుప్రసిద్ధ పండితులు, నిపుణులతో సంభాషించడానికి, సాంప్రదాయ విజ్ఞాన శాస్త్ర పరిధులను దాటిన దృక్కోణాలతో మమేకమవ్వడానికి అవకాశాలను కల్పించింది. విద్యా, వృత్తి, సాంకేతిక, సామాజిక సందర్భాలలో తలెత్తుతున్న సవాళ్లు, ఆవిష్కరణలో మానసిక శాస్త్ర పరిజ్ఞానాన్ని అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను ఈ సదస్సు ప్రత్యేకంగా ప్రస్తావించింది. అప్లైడ్ సైకాలజీ విభాగ అధ్యాపకుల సహకారంతో డాక్టర్ రానితా బసు, డాక్టర్ శ్రీస్నిగ్ధ దిట్టకవి ఈ సదస్సును నిర్వహించారు. వారి సమిష్టి కృషి సైకాన్ '26 విజయవంతమైన నిర్వహణకు, ఈ విజ్ఞాన శాస్త్రంలో అర్థవంతమైన, విద్యాపరమైన చర్చలకు ఒక వేదికను అందించింది.

# యూరియా కోసం రైతు నిరిక్షణ

- **పాత రోజులు గుర్తొస్తున్నాయ్ అంటున్న రైతులు**
- **యాప్ లో బుకింగ్, కేంద్రంలో నో స్టాక్**
- **యూరియా యాప్ ను రద్దు చేయాలి**




**వెల్దుర్తి, ఆగస్టు 18,( సిరి న్యూస్)**




యూరియా కోసం నిరీక్షణ, మళ్లీ పాత రోజులు గుర్తుకు వస్తాయంటున్నా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలకు వెళితే మంగళవారం వెల్దుర్తి మండలంలోని రైతులు,యూరియా యాప్ లో బుక్ చేసుకున్న యూరియా అందడం లేదని, రైతులు ఉదయం 6 గంటల నుండి రైతు సేవ కేంద్రం వద్ద వరుసలో నిలబడడం జరిగింది, యూరియా బుక్ చేసుకున్న కేంద్రాల వద్ద మాత్రం నో స్టాక్ అని నిర్వాహకులు చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు కొత్తగా ప్రవేశ పెట్టిన యాప్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. యూరియా లభించక పంటలు దెబ్బతింటున్నాయని, నిత్యం తిప్పలు పడాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. యూరియా కొనుగోలు కోసం తీసుకొచ్చిన కొత్త యాప్ వల్ల సామాన్య రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ ఫోన్లు, సాంకేతిక పరిజ్ఞానం లేక, నెట్ వర్క్ సమస్యల కారణంగా యాప్ లో నమోదు చేసుకోవడం కష్టంగా మారిందని తెలిపారు. సమయానికి యూరియా దొరక్క వేసిన పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. వెంటనే ఈ యాప్ విధానాన్ని స్వస్తి చెప్పి, పాత పద్ధతిలోనే సహకార సంఘాలు (సొసైటీలు), రిటైల్ డీలర్ల ద్వారా ఉచితంగా, సరిపడా యూరియాను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్ కోసం విద్యార్థుల భారీ ర్యాలీ




**వెల్దుర్తి,ఆగస్టు 18,( సిరి న్యూస్ ):**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రోజురోజుకు ఉద్యమం తీవ్రమౌతుంది .ప్రభుత్వం మండల కేంద్రానికి మధ్యలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఇతర ప్రాంతానికి నిర్మించవద్దని మండల కేంద్రంలో నే నిర్మించాలని గ్రామస్తులు, యువత గత కొద్ది రోజులుగా ఉద్యమం తీవ్రతం చేశారు. మంగళవారం విద్యాసంస్థలు, వ్యాపారవేత్తలు వ్యాపార సముదాయాలను స్వచ్ఛందంగా మూసి నిరసన వ్యక్తం చేపట్టారు. విద్యార్థులతో కలిసి గ్రామస్తులంతా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టారు. ఈరోజు కూడా మైనార్టీ నాయకులు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం కొనసాగించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మండల కేంద్రానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను మండల కేంద్రంలోననే ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువత,అలాగే విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్దార్సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**జోగిపేట, ఆగస్టు 18, సిరి న్యూస్ :**

జోగిపేట లో గౌడ సంఘము ఆధ్వర్యంలో సర్దార్ సర్వయి పాపన్న గౌడ్ గారి 375 వ జయంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాపన్న గౌడ్ సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసారు. ఆయన బాటలో నడవాలని సూచించారు. నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఏ. రాజు గౌడ్, కే. బాబ గౌడ్, యస్. ప్రభాకర్ గౌడ్ హెచ్. ప్రదీప్ గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సీ టాపర్లకు నగదు పురస్కారాలు



**రామచంద్రపురం, ఆగస్టు 18 (సిరి న్యూస్) :**

2025–26 విద్యా సంవత్సరంలో జెడ్పీహెచ్ ఎస్ వెలిమెల ఉన్నత పాఠశాలలో ఎస్ ఎస్ సీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు టాపర్లకు టీఎస్ జీ ఆర్ఈఏ రామచంద్రాపురం యూనిట్ ఆధ్వర్యంలో నగదు పురస్కారాలను అందజేశారు. పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో పూజా 566, గణేష్ 558, కరుణాశ్రీ 555 మార్కులు సాధించారు. ఈ ముగ్గురికి టీఎస్ జీఆర్ఈఏ రామచంద్రాపురం యూనిట్ తరఫున నగదు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల జీహెచ్ ఎం సుభాష్, అశోక్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ పలువురు పెన్షనర్లు ప్రసంగించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాంరెడ్డి, శర్మ, రాములు, నాగభూషణం, బస్వరాజ్, ప్రతాప్ రెడ్డి, విఠలాచారి, పోచయ్య, శంకర్, మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, ప్రకాష్ గౌడ్, రత్నయ్య, అంజయ్య, రవీందర్, సుబాన్ రెడ్డి, దేవయ్య, జయకుమార్, రామచంద్రయ్య, సుధాకర్, జయరాం రెడ్డి, భాస్కర్ గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరావు, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ స్థానిక సీనియర్ సభ్యుడు బి. మల్లారెడ్డి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు టీఎస్ జీఆర్ఈఏ రామచంద్రాపురం యూనిట్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఎల్ నినో పరిస్థితులపై రైతులకు అవగాహన





**వెల్దుర్తి, ఆగస్టు 18, (సిరి న్యూస్):**

ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, ఉష్ణోగ్రతలు పెరగడం, పంటల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. మంగళవారం వెల్దుర్తి మండలం చెర్లపల్లి గ్రామంలో ఎల్ నినో పరిస్థితులు–ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు మాట్లాడుతూ రైతులు వాతావరణ సూచనలను నిరంతరం గమనించి, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే రాగి, జొన్న, మినుము వంటి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఒకేసారి మొత్తం విస్తీర్ణంలో విత్తనాలు వేయకుండా దశలవారీగా విత్తుకోవాలని, నీటిని పొదుపుగా వినియోగించడంతో పాటు నేలలో తేమను కాపాడే చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, అరుణ , ఉప సర్పంచ్ పెంటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఏఈఓ లు మజీద్, సాయికిరణ్, అనిత, రైతులు పాల్గొన్నారు.

## జోగిపేట హాస్టల్ విద్యార్థులకు బ్యాగులు, షూస్ పంపిణీ



**జోగిపేట, ఆగస్టు 18, (సిరి న్యూస్ ):**

జోగిపేట బాలుర Sఎస్సీ ఏ హాస్టల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెటాయించిన స్కూల్ బ్యాగులు, షూస్‌ను మంగళవారం విద్యార్థులకు జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఎ.చిట్టిబాబు ముదిరాజ్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ హాస్టల్‌లో చదువుకుంటున్న విద్యార్థుల కోసం లక్షల రూపాయలను వెచ్చిస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో వార్డెన్‌లు నర్సిములు, రవికృష్ణ, ఆత్మ కమిటి డైరెక్టర్ ఖాలేద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోహెయిల్, హాస్టల్ సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# గోల్కొండ చక్రవర్తి పాపన్న గౌడ్

- బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు.
- పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి.
- గౌడులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి.
- లేనిపక్షంలో తిరగబడాల్సి వస్తుంది.
- మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్.

**మెదక్ ఆగష్టు,18(సిరి న్యూస్)**

బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ అన్నారు. పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పసుపులేరు ఒడ్డున ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు బిఆర్ఎస్ కౌన్సిలర్లు నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సామాజిక అసమానతలను ఎదిరించి అణగారిన వర్గాల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గౌడ సమాజం హక్కుల సాధనకు ఐక్యంగా



ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సమయంలో గౌడ సంఘం నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే గౌడ సమాజం తరపున తిరగబడాల్సి వస్తుందని హెచ్చరించారు. గౌడుల సమస్యలను పరిష్కరించి, హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అకిరెడ్డి. కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కో కన్వీనర్ గడ్డమీది.కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ దీపక్ కుమార్, జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ మాయ. మల్లేశం,ఆర్కే శ్రీనివాస్ చంద్రశేఖర్ గౌడ్, భీమరి.కిషోర్, నాయకులు ఇందాద్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు నిద్రలో.... కొంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారి





- అధికారులు మారిన ఆగని అక్రమ నిర్మాణాలు.
- కుర్చీకే పరిమితం అవుతున్న అధికారులు.

**కొంపల్లి. ఆగష్టు-18(సిరి న్యూస్).**

కొంపల్లి మున్సిపాలిటీ ఉన్నప్పటి నుండి అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతూనే ఉంది గత ఐదు సంవత్సరాల నుండి మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత సుమారు 6 మంది టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులు మారిన ఏ ఒక్క అధికారి కూడా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్న దాకాలే కరువు. ఇన్చార్జ్ అధికారులుగా వస్తున్నటువంటి టౌన్ ప్లానింగ్ అధికారులు కార్యాలయంలోని కుర్చీలకే పరిమితం అవుతున్నారు. అక్రమ నిర్మాణాల హోరు రోజురోజుకు పెరుగుతున్న ప్రభుత్వ అధికారులు మాత్రం వాటిపై చర్యలు తీసుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. అందిన కాడికి దోచుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నటువంటి అధికారులను తొలగించి సక్రమ విధులు నిర్వహించే అధికారులను నియమించాలని ప్రజలు జిల్లా స్థాయి అధికారులను కోరడం జరుగుతుంది . కొంపల్లి సర్కిల్ కార్యాలయంలోని అక్కడి పరిధిలో ఉన్నటువంటి స్టీల్ సిటీ ఏరియాలోని ఇష్టానుసారంగా ఎలాంటి అనుమతులు లేకుండా భారీ షెడ్లను నిర్మిస్తున్నప్పటికీ సహకరిస్తున్నది ఎవరు అనేది ప్రశ్నార్థకంగా మారింది. రాజకీయ నాయకుల ఒత్తిడా లేక...అధికారులను పనితీరు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం వెనక హస్తం ఎవరిది అనేది తెలియాల్సి ఉంది అక్రమ నిర్మాణాలపై ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో చూడాల్సిందే...?





## ఎల్‌నినో ప్రభావంతో వర్షా లు తగ్గే అవకాశం

- ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గుచూపాలి
- సబ్సిడీపై పెసర విత్తనాలు అందుబాటులో
- 4 కిలోల బ్యాగ్ రూ.304కే

**గుమ్మడిదల,ఆగస్టు 18 (సిరి న్యూస్):**

రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని గుమ్మడిదల మండల వ్యవసాయ అధికారి డి. శ్రీనివాసరావు సూచించారు. పెసర్లు, మినుములు, జొన్నలు, కూరగాయలు వంటి పంటలను సాగు చేసుకోవడం ద్వారా తక్కువ నీటితో పంటలను పండించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం సబ్సిడీపై పెసర విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. 4 కిలోల పెసర విత్తనాల బ్యాగు పూర్తి ధర రూ.544 కాగా, సబ్సిడీ అనంతరం రూ.304కే రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం గుమ్మడిదల రైతు వేదికలో 25 బ్యాగులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఆసక్తి ఉన్న రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో గుమ్మడిదల రైతు వేదికకు చేరుకుని సబ్సిడీపై పెసర విత్తనాలను పొందాలని మండల వ్యవసాయ అధికారి డి. శ్రీనివాసరావు సూచించారు. అందుబాటులో




ఉన్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

- దోమడుగు గౌడ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

**గుమ్మడిదల, ఆగస్టు 18 (సిరి న్యూస్):**

గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని దోమడుగు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంఘం నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన వీరత్వం, ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటాన్ని నాయకులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం



నాయకులు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. తన ధైర్యసాహసాలతో నాటి పాలకులను ఎదురించి, గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని తన పరిపాలనను స్థాపించిన వీరుడిగా పాపన్న గౌడ్ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించడంతో పాటు హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ సమాజానికి గౌడ కులస్తులకు ఎంతో గర్వకారణమని అన్నారు. పాపన్న గౌడ్ చరిత్ర, ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ గౌడ్, గోవర్ధన్ గౌడ్, నాగేందర్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, అంజా గౌడ్, యాద గౌడ్, విశ్వనాథ్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి గౌడ్, రామకృష్ణ గౌడ్, నరేందర్ గౌడ్, మహేందర్ గౌడ్, నరేష్ గౌడ్, మహేష్ గౌడ్, మణిదీప్ గౌడ్, అఖిల్ గౌడ్ తదితర గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మెదక్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కృషి

- **9వ వార్డు రోడ్ల సమస్యకు ప్రత్యేక చొరవ.**
- **ఎమ్మెల్యే గారి సహకారంతో అభివృద్ధి పనులకు వేగవంతం.**
- **9వ వార్డు కౌన్సిలర్ జుబేర్ అహ్మద్.**

**మెదక్ ఆగష్టు,18(సిరి న్యూస్)**

మెదక్ మున్సిపాలిటీలోని 9వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని 9వ వార్డు కౌన్సిలర్ జుబేర్ అహ్మద్ తెలిపారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే గారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వార్డులోని పలు రోడ్లు గుంతల మయంగా మారడంతో ప్రజలు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ప్రజల సమస్యను వెంటనే పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించి సీసీ రోడ్ల పనులకు శాంక్షన్ ఇప్పించడంలో ప్రత్యేక సహకారం అందించారని కౌన్సిలర్ తెలిపారు.ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకుని అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ వార్డులో రోడ్ల పరిస్థితిని మెరుగుపరిచేందుకు తక్షణ చర్యల్లో భాగంగా ప్రస్తుతం గుంతలను ఐరన్ డస్ట్‌తో పూడ్చి రోడ్లను ఒక స్థాయికి తీసుకువచ్చే పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే శాంక్షన్ అయిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని



అధికారులను కౌన్సిలర్ కోరారు. పనులు పూర్తయితే 9వ వార్డులో రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ప్రజల రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. వార్డు అభివృద్ధికి ఎమ్మెల్యే గారు అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు వివరించిన కౌన్సిలర్ జుబేర్ అహ్మద్, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా వార్డు అభివృద్ధికి మరింత సహకారం అందించాలని ఎమ్మెల్యే గారిని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు భూపతిరాజు, కౌన్సిలర్లు గంట సంపత్, అవారి రాజశేఖర్, కో-ఆప్షన్ సభ్యుడు తాహెర్, మాజీ కౌన్సిలర్ మున్నాభాయ్, అవారి శేఖర్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఒమర్ మొహియుద్దీన్, మైనారిటీ ప్రెసిడెంట్ ఫాజిల్, నాయకులు దిలీప్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# పక్క "దారి" పడుతున్న "పేదల బియ్యం" పథకం

- **సన్న బియ్యం అక్రమాల సందుల్లోకి**
- **పేదలకు దక్కాల్సిన బియ్యం బహిరంగ మార్కెట్ లోకి**
- **సాగర్ ఆయకట్టులో అరకొర వరి సాగు**
- **మూడు నెలల కోటా ఒకే సారి ఇస్తుండటంతో దళారులకు పండగ**
- **ఒక్కసారే "14 టన్నుల రేషన్ బియ్యం" పట్టివేత**

**నిడమనూరు, ఆగస్ట్18, సిరి న్యూస్:**




మూడు నెలల కోటా ఒకే సారి ఇస్తుండటంతో దళారుల పంట పండుతుంది. పేద ప్రజల కోసం ఉద్దేశించిన రేషన్ బియ్యం పథకం దళారులకు దండిగా ఉపయోగపడుతుంది. మూడు నెలలకు సంబంధించిన కోటా బియ్యం ఒకే నెలలో ఇస్తుండటంతో మూటలకు, మూటలు రావడంతో అమ్ముకునే వారు ఎక్కువైనారు. దానికి తోడు దళారులు రేషన్ కార్డు దారుల నుంచి ఎంతో కొంత ఇచ్చి కొనుగోలు చేసి పక్కదారి పట్టిస్తున్నారు. ఆగస్ట్ నెలలో మూడు నెలలకు సంబంధించి రేషన్ కోటా బియ్యం ప్రభుత్వం ఒకేసారి ఇస్తున్నది. ఆది, సోమవారాల్లో నిడమనూరు మండల కేంద్రంలో రెండు చోట్ల పక్కదారి పడుతున్న రేషన్ బియ్యాన్ని నిడమనూరు పోలీసులు గుర్తించి పట్టుకోవడం గమనార్హం. వాహనం( టీ ఎస్ 05 యూడీ6292) లో అక్రమంగా 14 టన్నుల రేషన్ బియ్యాని తరలిస్తుండగా సోమవారం నాడు నిడమనూరులో పోలీసులు పట్టుకున్నారు. అంతకు ముందు రోజు మండలంలోని నరసింహుల గూడెంలో సైతం ఆటోలో తరలిస్తుండగా రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఇలా రెండు రోజుల్లో పెద్ద ఎత్తున అక్రమ మార్గంలో తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకోవడం గమనార్హం. ఒకే వాహనంలో 14 టన్నుల బియ్యం తరలిస్తున్నారంటే వాహనం కెపాసిటీ కంటే ఎక్కువే. ఇలా అక్రమ మార్గంలో పేదల బియ్యాన్ని పక్కదారి పడుతున్న వైనం బయట పడినట్లు అయింది. ఒకే లోడ్ లో 140 క్వింటాళ్ల(14 టన్నుల) బియ్యం పక్కదారి పట్టిస్తున్నారు అంటే ఎంత బహిరంగంగా అక్రమాలకు పాల్పడుతున్నారు అనేది తెలుస్తుంది. సాగర్ ఆయకట్టులో వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి సాగు భారీగా తగ్గిపోయింది. సన్న బియ్యానికి బహిరంగ మార్కెట్ లో క్వింటా బియ్యం 6 నుంచి ఏడు వేల రూపాయలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం సైతం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుండటంతో బహిరంగ మార్కెట్ లో డిమాండ్ పెరిగింది. డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని అక్రమాలు చేయడానికి దళారులు సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వ యంత్రాంగం సైతం అప్రమత్తంగా ఉండి దళారుల ఆట కట్టించాల్సిన అవసరం ఉన్నది. ఎస్ఐ విజయ కుమార్ నేతృత్వంలో నిడమనూరు పోలీసులు రెండు రోజుల్లో భారీ ఎత్తున పక్కదారి పడుతున్న రేషన్ బియ్యాన్ని పట్టుకుని అక్రమాల గుట్టును బయట పెట్టారు. ఈ నెలలో ఇలా ఎక్కువ మొత్తంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

**పూర్తి స్థాయిలో విచారణ జరపాలి**

నిడమనూరులో సోమవారం పట్టుబడ్డ 140 క్వింటాళ్ల(14 టన్నుల) రేషన్ బియ్యం వ్యవహారంలో పూర్తి స్థాయి విచారణ చేపట్టాల్సి ఉన్నది. తూతూ మంత్రంగా కేసు నమోదు చేసుకుని వదిలి వేస్తే అక్రమార్కులకు అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. ఒకేసారి 14 టన్నులు అంటే ఆ వాహనం కూడా అన్ని టన్నుల కెపాసిటీ ఉన్నది అవునో కాదో కూడా చూడాలి. పరిమితికి మించి రవాణా చేయడం, అది అక్రమ రవాణా కూడా కావడం వల్ల పోలీస్, రెవిన్యూ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నది.

# విద్యుత్ ఉద్యోగుల మహాధర్నా.. నేడు విద్యుత్ సౌధ ముట్టడి

- **2026 పి ఆర్ సి ఆర్టిజనులకు ఏపీయస్ఈబి సర్వీస్ రూల్స్**
- **జేఏసీ పిలుపుతో ఉద్యోగులు తరలిరావాలి: సూడా ప్రసాద్**

**మెదక్, ఆగస్టు 18 సిరి న్యూస్**



విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, 2026 పీఆర్సీ అమలు తదితర డిమాండ్ల సాధన కోసం తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీపీఈజేఏసీ) ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ ముట్టడి, మహాధర్నా నిర్వహించనున్నారు. జేఏసీ పిలుపు మేరకు మెదక్ జిల్లాకు చెందిన విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్లు, కార్మికులు పెద్ద సంఖ్యలో మహాధర్నాలో పాల్గొనాలని ట్రేడ్ యూనియన్ నాయకుడు సూడా ప్రసాద్ పిలుపునిచ్చారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన కోరారు. విద్యుత్ ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించిన పీఆర్సీ-2026ను వెంటనే అమలు చేయడంతోపాటు, ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని జేఏసీ డిమాండ్ చేస్తోంది. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో బొగ్గు హ్యాండ్లింగ్, యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ల ఓఅండ్ఎం కార్యకలాపాలను సమర్థంగా బలోపేతం చేయాలని, ఆర్టిజన్లకు ఏపియస్ ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరుతోంది. అన్‌మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ వర్కర్లను అర్హతల ఆధారంగా ఆర్టిజన్లుగా గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తోంది. 1999 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు జీపీఎఫ్, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి ఉద్యోగులపై పెరుగుతున్న పనిభారాన్ని తగ్గించాలని జేఏసీ కోరుతోంది. ఖాళీల భర్తీతోపాటు అన్ని కేడర్లలో ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, సీనియర్ పెన్షనర్లకు ఈపీఎఫ్ ఉద్యోగుల తరహాలో యాజమాన్య వాటా కల్పించాలని డిమాండ్ చేస్తోంది. టీజీట్రాన్స్‌కో, టీజీడిస్కమ్‌లలో సబ్‌స్టేషన్ల విస్తరణకు అనుగుణంగా అవసరమైన సిబ్బందిని నియమించాలని, జీపీఎఫ్, పెన్షన్ సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. 2022 వేతన సవరణలో మిగిలిపోయిన సమస్యలను పరిష్కరించడంతోపాటు ఉద్యోగుల సర్వీస్ సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నాయి. ఉద్యోగుల సాధారణ బదిలీల్లో పారదర్శక విధానం అమలు చేయాలని, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ సంస్థల్లో సిబ్బంది కొరతను అధిగమించేందుకు నియామకాలు చేపట్టాలని కోరుతున్నాయి. ఈ సందర్భంగా సూడా ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, ఆర్టిజన్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. పీఆర్సీ-2026 అమలు, ఆర్టిజన్ల సమస్యల పరిష్కారం, పదోన్నతులు, ఖాళీల భర్తీ, జీపీఎఫ్, పెన్షన్, ఈపీఎఫ్ తదితర డిమాండ్లపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. జేఏసీ పిలుపు మేరకు మెదక్ జిల్లా విద్యుత్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమమే మార్గమని, ప్రతి ఉద్యోగి మహాధర్నాలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలని ఆయన కోరారు. విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సూడా ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## డిడిఎన్ఎస్ అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి

**రాష్ట్ర దూప దీప నైవేద్య అర్చక సంఘం అర్చక సంఘం అధ్యక్షులు వాసుదేవశర్మ**





**పాపన్నపేట్ ఆగస్ట్ 18 సిరి న్యూస్ :**

రాష్ట్రం లో దూప దీప నైవేద్య అర్చకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు దూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ అన్నారు. మంగళవారం సాయంత్రం ఏడుపాయల వన దుర్గ భవాని ఆవరణలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్చకులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని, గుర్తింపు పొందిన దేవాలయాల్లో అర్చకులకు శీఘ్రదర్శనం కోసం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని దీని కోసం జిల్లా వ్యాప్తంగా అర్చకులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్నామన్నారు. అర్చకులకు పే స్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం లో మరిన్ని ఆలయాలకు దూప నైవేద్య పథకం అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అర్చకులు ఐక్యమతంగా ఉండి సమస్యల పరిష్కారానికి ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దుపదీప నైవేద్యా అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు సలాక రాజేశ్వర శర్మ, ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్ శర్మ, ప్రభాకర్ శర్మ, రాష్ట్ర కోశాధికారి హరికిషన్, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ కోశాధికారి శీలంకోట ప్రవీణ్ శర్మ, బస్వలింగం ప్రభు లింగం, బసవప్ప, సంగమేశ్వర్, ఆత్రేయ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యకు, ఉన్నత చదువులకు దూరం చేసే కుట్ర

- **జీవో నంబర్ 97ను వెంటనే ఉపసంహరించాలి:**
- **ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణ్**
- **అందోలు మహిళా పాలిటెక్నిక్ వద్ద ప్లకార్డులతో నిరసన**




**జోగిపేట, ఆగస్టు 18, (సిరి న్యూస్ )**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 97 మరియు 'శక్తి' పాలసీలు పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు శాపంగా మారాయని, ప్రభుత్వం వెంటనే జీవో 97ను ఉపసంహరించుకోవాలని ఎస్ ఎఫ్ ఐ సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆందోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాల ముందు విద్యార్థినులు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శక్తి పాలసీ పేరుకు ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, అందులో విద్యార్థులను పాలిటెక్నిక్ విద్యకు, ఉన్నత చదువులకు దూరం చేసే కుట్రలు ఉన్నాయని విమర్శించారు. విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దకుండా కేవలం కూలీలుగా మార్చడానికే ఈ విధానాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు.పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీకి అనుసంధానం చేయడం అంటే ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను పూర్తిగా వ్యాపారీకరించడమేనని లక్ష్మణ్ ఆరోపించారు. ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల, వారి చదువు పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం ఉన్న పాలిటెక్నిక్ బోర్డునే మరింత అభివృద్ధి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి పాలసీకి వ్యతిరేకంగా ప్లాకార్డులు ప్రదర్శిస్తూ 'శక్తి వద్దు... మీ సూక్తులు వద్దు' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ధర్నా కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# నందులపల్లిలో అభివృద్ధిపై ఆరా..

- **నందులపల్లిలో అభివృద్ధి పనుల పరిశీలన..**
- **నీటి సంరక్షణ పనులపై సమీక్ష..**
- **నాణ్యతతో పనులు పూర్తి చేయాలి..**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (సిరి న్యూస్)**

గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, పారిశుధ్యం, పచ్చదనం, మౌలిక వసతుల బలోపేతమే లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా నందులపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో ఎంపికైన నందులపల్లి గ్రామపంచాయతీలో బోర్‌వెల్ పునరుద్ధరణ నిర్మాణాలు, ఇంకుడు గుంతలు, పారం పండు, జలసిరి కార్యక్రమం కింద చేపట్టిన వివిధ పనులను పరిశీలించి పురోగతిని సమీక్షించారు. పనుల నాణ్యత, ప్రజలకు కలిగే ప్రయోజనం, నీటి సంరక్షణకు వాటి ఉపయోగాన్ని పరిశీలించారు. గ్రామాభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేసి ప్రజలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా చూడాలని అధికారులను వెంకటేశ్వర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి ఎస్. కిషన్, సహాయ ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్, సమాచార విద్యా సమాచార నోడల్ అధికారి సదానందం, జిల్లా



వ్యవసాయ అధికారి సురేఖ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూర్ణచంద్ర, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, మొక్కల పెంపకం నిర్వాహకుడు శ్రీనివాస్, సహాయ ప్రోగ్రాం అధికారి నరేష్, సర్పంచ్ కామిరా వనిత, పంచాయతీ కార్యదర్శి సరిత, ఉపసర్పంచ్ గజేంద్ర సింగ్ ఠాకూర్, సృజన, ఏఎంసీ డైరెక్టర్ గోలేటి సంధ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గురునాథం మల్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ పునఃప్రారంభం

### ఆగస్టు 20 సాయంత్రం 6 గంటల వరకు అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 18:**

తెలంగాణలో 2026–27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం (KNRUHS) తిరిగి ప్రారంభించింది. నీట్ యూజీ–2026లో నిర్ణీత కటాఫ్ లేదా అంతకంటే ఎక్కువ మార్కులతో అర్హత సాధించిన అభ్యర్థులు ఆగస్టు 18 మధ్యాహ్నం 2 గంటల నుంచి ఆగస్టు 20 సాయంత్రం 6 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకుని సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయవచ్చని తెలిపింది. ఇప్పటికే దరఖాస్తు సమర్పించిన వారు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఇతర వివరాలకు గతంలో జారీ చేసిన నోటిఫికేషన్, ప్రాస్పెక్టస్‌ను పరిశీలించాలని సూచించింది.

## ఉద్యమకారుల వర్గీకరణపై కీలక కసరత్తు

### కేకే నేతృత్వంలో ఉన్నతస్థాయి సమీక్ష — త్వరలో దరఖాస్తులకు ప్రత్యేక పోర్టల్

**హైదరాబాద్, ఆగస్టు 18**

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, వర్గీకరణతో పాటు సంక్షేమ విధివిధానాలపై తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ కీలక కసరత్తు చేపట్టింది. కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు నివాసంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, కమిటీ సభ్యులు మోతె శోభన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు. అమరదీపం వేదికగా 16 రోజుల పాటు 13 వేల మందికి పైగా ఉద్యమకారులు, ప్రజాసంఘాలు, వివిధ జేఏసీల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా రూపొందించిన ముసాయిదాపై సమావేశంలో సమీక్షించారు. ఉద్యమకారులను అమరుల కుటుంబాలు, ఉద్యమంలో గాయపడినవారు, జైలు జీవితం గడిపినవారు, కేసులు ఎదుర్కొన్నవారు అనే ప్రధాన కేటగిరీలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా ఉద్యమకారులు, ధూమ్‌ధామ్ కళాకారులు, వివిధ సంస్థల్లో క్రియాశీలంగా పనిచేసిన వారిని ప్రత్యేక కేటగిరీలుగా గుర్తించే అంశాన్ని పరిశీలించారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, ప్రశంసాపత్రాలతో పాటు అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలం, గృహ నిర్మాణ సహాయం, పెన్షన్, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, పిల్లలకు ఉచిత విద్య, స్వయం ఉపాధి రుణాలు వంటి సంక్షేమ చర్యలపై చర్చించారు. జార్ఖండ్, ఉత్తరాఖండ్ తరహాలో సంక్షేమానికి చట్టబద్ధత కల్పించి శాశ్వత కమిషన్ లేదా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కూడా చర్చకు వచ్చింది. ఉద్యమకారుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు త్వరలో ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాసంఘాలతో సంప్రదింపులు పూర్తి చేసి, సమగ్ర నివేదికను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి సమర్పించనున్నట్లు కమిటీ తెలిపింది.

## డా.బీ. ఆర్.అంబేడ్కర్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి కి వినతి

### కోడంగల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము



**కొడంగల్ మున్సిపల్, ఆగస్టు,18**

వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ కేంద్రంలో డాక్టర్. బీ. ఆర్.అంబేడ్కర్ భవన నిర్మాణ పనులను పూర్తి చేయడానికి మూడు కోట్ల రూపాయలు కేటాయించాలని కొడంగల్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దస్తప్ప, అశోక్, సాయిలు, రమేష్, లక్ష్మప్ప.తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గడ్డపై ఉద్యమకారుడి విగ్రహానికి చోటు లేదా..?

### పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అదే స్థానంలో ప్రభుత్వమే పునఃప్రతిష్ఠించాలి... సిరికొండ మధుసూదనాచారి

**హనుమకొండ, ఆగస్టు 18 :** తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడం నీచమైన చర్య అని మాజీ శాసనసభ స్పీకర్, బీఆర్ఎస్ నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మంగళవారం హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజల గుండెల్లో పెద్ది సుదర్శన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని మధుసూదనాచారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై తెలంగాణ ఉద్యమకారుల విగ్రహాలను ఏర్పాటు చేసుకునే హక్కు లేదా అని ప్రశ్నించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ఎందుకు తొలగించాల్సి వచ్చిందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొలగించిన అదే ప్రదేశంలో ప్రభుత్వమే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వంపై బీసీలకు సంబంధించిన హామీల విషయంలో మధుసూదనాచారి విమర్శలు చేశారు. పరకాలకు వచ్చిన సందర్భంగా బీసీల కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని, ఇప్పటి వరకు ఎంత మొత్తం ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు సామాజిక న్యాయం చేస్తామని చెబుతూ అడుగడుగునా అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. బీసీ సామాజిక వర్గాలకు ఎన్ని ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారు, ఎంతమందికి నామినేటెడ్ పదవులు ఇచ్చారో ప్రభుత్వం వెల్లడించాలని అన్నారు.

# సింగరేణిలో సెగ!..మారు పేర్లపై ఇక సమరమే!..

- సింగరేణి కార్మికుల గోడు..
- మారు పేర్లపై మళ్లీ రగడ..
- కేంద్ర, రాష్ట్రాలపై ఫైర్..
- పరిష్కారం చూపాల్సిందే.. ఎంపీ వంశీకృష్ణ వార్నింగ్..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (సిరి న్యూస్)**



బొగ్గు గనుల్లో ప్రాణాలొడ్డి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల జీవితాల్లో ఏళ్ల తరబడి వెంటాడుతున్న మారు పేర్ల సమస్య మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నేరుగా విమర్శల వర్షం కురిపించారు. సింగరేణి సంస్థను, అందులో సేవలందిస్తున్న వేలాది మంది కార్మికులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని ఆయన స్పష్టం చేశారు..

**న్యాయం చేయాల్సిందే..ఎంపీ డిమాండ్..**

కార్మికులు ఏళ్లుగా ఎదుర్కొంటున్న పేరు మార్పు సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఇకపై ఏమాత్రం జాప్యం చేయరాదని ఎంపీ గట్టిగా డిమాండ్ చేశారు. ఈ విషయమై ఇప్పటికే పలుమార్లు కేంద్ర విద్యుత్ శాఖ, ఆర్థిక శాఖలకు లేఖలు రాశానని, అలాగే తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్లినట్లు ఆయన వెల్లడించారు. సింగరేణి యాజమాన్యానికి సైతం పలుమార్లు విజ్ఞప్తులు చేసినా ఇప్పటి వరకు సమస్య పరిష్కారానికి నోచుకోక పోవడం తీవ్ర విచారకరమని ఆయన మండిపడ్డారు..

**కోర్టు కేసుల సాకుతో దాటవేత వద్దు!..**

న్యాయస్థానంలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయనే సాకుతో కార్మికుల సమస్యను పక్కదారి పట్టించడం ఎంతమాత్రం సరికాదని ఎంపీ నిప్పులు చెరిగారు. కార్మికులు అనేకసార్లు ధర్నాలు, నిరసనలు, వినతిపత్రాల ద్వారా తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినా ఇంతవరకు ఫలితం లేకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్మికులకు న్యాయం జరిగేలా వెంటనే నిర్ణయం తీసుకోవాలని గట్టిగా కోరారు..

**కార్మికుల చెమటతోనే దేశానికి వెలుగు..**

ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నేల లోతుల్లోకి వెళ్లి బొగ్గును వెలికితీస్తూ, దేశానికి వెలుగునిస్తున్న సింగరేణి కార్మికుల త్యాగాన్ని ఎంపీ ప్రత్యేకంగా కొనియాడారు. అలాంటి శ్రమజీవులకు న్యాయం జరగకపోవడం ఎంతమాత్రం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. సింగరేణి సంస్థ కోసం దివంగత కాకా వెంకటస్వామి చేసిన పోరాటాలను, కార్మికుల హక్కుల కోసం ఆయన చూపిన నిబద్ధతను ఎంపీ గుర్తు చేసుకున్నారు..

**యాజమాన్యానికి హెచ్చరిక..**

కార్మికుల కష్టాన్ని, వారి సేవలను విస్మరించి కేవలం అధికారుల నిర్ణయాలతో సంస్థను నడిపించడం ఎంతమాత్రం సరైన విధానం కాదని ఎంపీ తీవ్రంగా హెచ్చరించారు. కార్మికుల సమస్యలను ఇలాగే నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో సింగరేణికే పెద్ద ఇబ్బందులు తప్పవని స్పష్టం చేశారు. కార్మికుల బాధలను పరిష్కరించాల్సిన బాధ్యత పూర్తిగా యాజమాన్యానిదేనని, సమస్యకు పరిష్కారం చూపకపోతే జరిగే పరిణామాలకు అధికారులే బాధ్యులని ఆయన హెచ్చరించారు..

**చివరిగా...గట్టి సందేశం..**

సింగరేణి సంస్థ దేశానికి అత్యంత కీలకమైనదని, సింగరేణి నడిస్తేనే ఈ దేశానికి వెలుగు అని పేర్కొంటూ, కార్మికులు కోరుతున్న మారు పేర్ల సమస్యకు వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎంపీ గడ్డం వంశీకృష్ణ మరోసారి తీవ్రంగా డిమాండ్ చేశారు.





# విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ

**ఆలేరు, ఆగస్టు 18**



విద్యార్థులు విద్యా విషయాలపై మరింత శ్రద్ధ కనబరిచి ఉన్నత ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నోట్‌బుక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని డీఐఈఓ బి సురేష్‌రెడ్డి సూచించారు. ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఐఈఓ బి. సురేష్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా డీఐఈఓ బి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన పుస్తకాలు, నోట్‌బుక్స్ అందిస్తోందని తెలిపారు. విద్యార్థులు వాటిని సక్రమంగా వినియోగించుకుని ప్రతిరోజూ పాఠాలను పునశ్చరణ చేసుకోవాలని సూచించారు. వార్షిక పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధమై మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సెల్‌ఫోన్లు, సోషల్ మీడియా వినియోగంతో విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. చదువుపై ఏకాగ్రత పెంచుకుని ఉపాధ్యాయులు సూచించే అంశాలను శ్రద్ధగా అభ్యసిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ తప్పనిసరిగా కళాశాలకు హాజరై తరగతులకు శ్రద్ధగా హాజరుకావాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధించే పాఠాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ, సందేహాలను నివృత్తి చేసుకుని పరీక్షలకు సన్నద్ధం కావాలని కోరారు. క్రమశిక్షణ, నిరంతర సాధనతో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ బి శివకృష్ణ, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# NDPS అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా క్రైమ్ టీంకు శిక్షణ

- అదనపు ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అదేశాలమేరకు

**వికారాబాద్, ఆగస్టు,18**




వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా క్రైమ్ టీం అధికారులకు NDPS కేసులపై ప్రత్యేక అవగాహనా శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా NDPS కేసుల దర్యాప్తు విధానం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మార్గాల గుర్తింపు, నిందితులపై నిఘా, సాంకేతిక ఆధారాల వినియోగం, మాదకద్రవ్యాల స్వాధీనం మరియు చట్టపరమైన నిబంధనలపై అధికారులకు అవగాహన కల్పించారు.జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సరఫరా మరియు వినియోగాన్ని అరికట్టడమే ప్రధాన లక్ష్యంగా పకడ్బందీగా పనిచేయాలని, అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులు మరియు నెట్‌వర్క్‌లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ సూచించారు."డ్రగ్ ఫ్రీ – క్రైమ్ ఫ్రీ వికారాబాద్" లక్ష్యంతో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో DTC డీఎస్పీ శ్రీనివాస్, CCS ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్, జిల్లా క్రైమ్ టీం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సహాయ నిధి ఎల్ఓసీ చెక్కు అందజేత

### పిఏసీఎస్ చెర్మెన్ గుళ్ల నర్సిములు, సర్పంచ్ యం. సాయప్ప,

**మద్దూరు మండలం, ఆగస్టు,18**

మద్దూర్ మండలం ఖాజీపూర్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల హనుమంతుకు ఆరోగ్య సమస్య ఏర్పడటంతో, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.1,50,000/- (లక్షా యాభై వేల రూపాయలు) విలువైన ఎల్ఓసీ మంజూరు కావడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి ఏనుముల తిరుపతి రెడ్డి అండదండలతో కాడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,మరియు మద్దూర్ మండల పిఏసీఎస్ చైర్మన్ గుళ్ళ నర్సిములు సహకారంతో ఈ ఎల్ఓసీ మంజూరైంది.

ఈ సందర్భంగా మంజూరైన ఎల్ఓసీ చెక్కును మద్దూర్ మండల పిఏసీఎస్ చైర్మన్ గుళ్ళ నర్సిములు,ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ యం.సాయప్ప లబ్ధిదారుడు పిచ్చకుంట్ల హనుమంతుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, బి. శాంతుకుమార్, కానగడ్డ గోవిందు కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. రఘు యాదవ్, సినామొల్ల శ్రీనివాస్, ఖాజా, చల్లాపురం క్రిష్ణ, పిచ్చకుంట్ల కృష్ణ, కే. భీంరాజ్, తుంగవాట్ల లాలూ, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
బుధవారం
ఆగస్టు-19-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 218
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

### పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం : అడిషనల్ కలెక్టర్ పాండు

సంగారెడ్డి, ఆగస్టు 18: సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ పాండు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

2



## రేషన్ బియ్యంలో భారీ కోత?

### మూడు నెలల రేషన్ ఒకేసారి








- 2.5 నుంచి 3 కిలోల వరకు తక్కువ తూకం
- చీక్ మద్దూర్‌లో గ్రామస్తుల ఆగ్రహం

**లబ్ధిదారులకు షాక్**

ప్రభుత్వం ప్రస్తుతం మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తున్న నేపథ్యంలో, లబ్ధిదారులకు అందాల్సిన బియ్యం లోనే కోతలు. రేషన్ డీలర్ కోతలు పెడుతున్నారంటూ హత్నూర మండలం చీక్ మద్దూర్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామం లోని రేషన్ షాప్ నంబర్ 3705008లో ప్రభుత్వం నిర్ణయించిన పరిమాణం కంటే ఒక్కో లబ్ధిదారుడికి సుమారు 2.5 నుంచి 3 కిలోల వరకు తక్కువగా బియ్యం తూకం వేసి ఇస్తున్నారని ఆరోపిస్తూ జిల్లా సివిల్ సప్లై అధికారులకు వినతి పత్రం అందజేశారు.

-హత్నూర, ఆగస్టు 18 (సిరి న్యూస్)

4






## చెత్త సేకరణపై పర్యవేక్షణ కరువు

### పట్టించుకునే నాథుడెవరు?

- గుమ్మడిదల మున్సిపాలిటీలో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్య నిర్వహణ
- ఎప్పుడు ఏ వాహనం వస్తుందో తెలియని పరిస్థితి
- ఇష్టారాజ్యంగా చెత్త సేకరణ
- పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని ప్రజల డిమాండ్

3

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణపై పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం చెత్త సేకరణకు ఏ వాహనం వస్తుందో, ఏ సమయంలో వస్తుందో, ఎప్పుడు వెళ్తుందో ప్రజలకు స్పష్టత లేకుండా పోయిందని వాపోతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య సేవలను ఎవరు పర్యవేక్షిస్తున్నారు? సిబ్బందిని ఎవరు నియంత్రిస్తున్నారు? అన్నది ప్రజలకు అంతుచిక్కని పరిస్థితిగా మారిందని అంటున్నారు.

గుమ్మడిదల, ఆగస్టు 18 (సిరి న్యూస్):

## చీకట్లో విద్యుత్‌నగర్!

- వీధి దీపాలు లేక ప్రజల కష్టాలు.. నాలుగు రోజులుగా ఇదే పరిస్థితి
- సీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం

2



అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని విద్యుత్‌నగర్ (న్యూ ఎంఐజీ)లో వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగు రోజులుగా కాలనీలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధుల్లో చీకటి అలుముకుంది. రాత్రి వేళల్లో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందు లు పడుతున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



రామచంద్రాపురం, (సిరి న్యూస్)

# చీకట్లో విద్యుత్‌నగర్!

- వీధి దీపాలు లేక ప్రజల కష్టాలు.. నాలుగు రోజులుగా ఇదే పరిస్థితి
- సీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం



రామచంద్రాపురం, ఆగస్టు 18 (సిరి న్యూస్) : అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని విద్యుత్‌నగర్ (న్యూ ఎంఐజీ)లో వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగు రోజులుగా కాలనీలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధుల్లో చీకటి అలుముకుంది. రాత్రి వేళల్లో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాలు పనిచేయడం లేదని సీఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చీకటి కారణంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు రాత్రి వేళల్లో బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో ప్రజల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా




సీఎంసీ అధికారులు స్పందించి పనిచేయని వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.



# ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

**రామాయంపేట, ఆగస్టు 18 (సిరి న్యూస్)**

బీసీలకు రాజ్యాధికారం వచ్చిన రోజే సర్దార్ సర్వాయి పాపన్న వంటి మహనీయులకు అసలైన నివాళి అర్పించినట్లవుతుందని బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారాం అన్నారు. మంగళవారం రామాయంపేట మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి వద్ద బీసీ సంక్షేమ సంఘం, గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రజావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం, గౌడ సంఘం అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ గౌడ్, తో పాటు నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మెట్టు గంగారాం మాట్లాడుతూ.. సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో బీసీలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సముచిత ప్రాధాన్యం లభించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు పోచమ్మల గణేష్, రామాయంపేట గౌడ సంఘం అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ గౌడ్, బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతల శేఖర్, రామాయంపేట మున్సిపల్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పచ్చంటి రాము, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు కుమ్మరి కుమార్, ధర్మారం గ్రామ బీసీ సంఘం అధ్యక్షులు శ్రీశైలం, గౌడ సంఘం నాయకులు పల్లె శ్రీనివాస్ గౌడ్, కన్నాపురం కృష్ణగౌడ్, మధునాల స్వామి గౌడ్,యాదగిరి గౌడ్, ఈశ్వర్ గౌడ్, తో పాటు బీసీ సంఘం నాయకులు, గౌడ సంఘం సభ్యులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.







- పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం
- అడిషనల్ కలెక్టర్ పాండు

సంగారెడ్డి, ఆగస్టు 18: సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ పాండు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ పాండు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన, బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు ఆత్మ గౌరవం, సమాన హక్కులు, స్వేచ్ఛ లభించాలనే లక్ష్యంతో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ప్రజల కోసం ధైర్యంగా నిలబడిన ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, బీసీ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**గుమ్మడిదల, ఆగస్టు 18 (సిరి న్యూస్): గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణపై పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం చెత్త సేకరణకు ఏ వాహనం వస్తుందో, ఏ సమయంలో వస్తుందో, ఎప్పుడు వెళ్తుందో ప్రజలకు స్పష్టత లేకుండా పోయిందని వాపోతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య సేవలను ఎవరు పర్యవేక్షిస్తున్నారు? సిబ్బందిని ఎవరు నియంత్రిస్తున్నారు? అన్నది ప్రజలకు అంతుచిక్కని పరిస్థితిగా మారిందని అంటున్నారు.**



- పట్టించుకునే నాథుడెవరు?
- గుమ్మడిదల మున్సిపాలిటీలో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్య నిర్వహణ
- ఎప్పుడు ఏ వాహనం వస్తుందో తెలియని పరిస్థితి
- ఇష్టారాజ్యంగా చెత్త సేకరణ
- పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని ప్రజల డిమాండ్

# చెత్త సేకరణపై పర్యవేక్షణ కరువు

### ప్రజల సమస్యలపై కౌన్సిలర్లు దృష్టి పెట్టేనా?

చెత్త సేకరణ విషయంలో వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై స్థానిక కౌన్సిలర్లు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. చెత్త సేకరణ వాహనాలు ఎప్పుడు వస్తున్నాయో, ఎప్పుడు వెళ్తున్నాయో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సమస్యను పట్టించుకునే వారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పుడప్పుడు ప్రజా సమస్యలపై స్పందించడం కాకుండా, నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కౌన్సిలర్లు చొరవ చూపాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

### కార్యాలయాలకే పరిమితమైన పర్యవేక్షణ?

మున్సిపల్ అధికారులు కార్యాలయాలకే పరిమితమవుతున్నారని, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించే పరిస్థితి కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెత్త సేకరణ వాహనాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, రోజువారీ చెత్త సేకరణ తీరుపై నిరంతర పర్యవేక్షణ అవసరమని వారు పేర్కొంటున్నారు.

### ప్రైవేటు ఆటోలతో చెత సేకరణ

మున్సిపాలిటీ వాహనాలతో పాటు కొంతమంది ప్రైవేటు వ్యక్తులకు చెందిన ఆటోలు కూడా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ చెత్తను సేకరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ఈ వాహనాలకు ఎవరి అనుమతి ఉంది? వాటిని ఎవరు నియంత్రిస్తున్నారు? చెత్త సేకరణకు ఎలాంటి నియమ నిబంధనలు ఉన్నాయి? అనే విషయాల్లో స్పష్టత లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొంతమంది వాహనదారులు తమకు అనుకూలమైన సమయంలో చెత్త సేకరిస్తున్నారని, నెల ప్రారంభంలో మాత్రం చెత్త సేకరణకు సంబంధించిన రుసుముల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి ఇంటి వద్ద డబ్బులు ఇస్తేనే చేత వేయాలంటూ డిమాండ్ చేస్తున్నారని ప్రజలు వాపుతున్నారు. ప్రజలకు అందాల్సిన పారిశుద్ధ్య సేవలు క్రమబద్ధంగా అందుతున్నాయా? లేదా అన్నదానిపై మున్సిపల్ యంత్రాంగం సమీక్షించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.



### నియమనిబంధనలు అమలు చేయాలి

చెత్త సేకరణ వాహనాలకు నిర్దిష్ట మార్గాలు, సమయాలు కేటాయించి, ప్రతి వార్డులో చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చెత్త సేకరణకు సంబంధించిన వాహనాలు, సిబ్బంది వివరాలను మున్సిపాలిటీ స్థాయిలో నమోదు చేసి, వారి పనితీరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచిస్తున్నారు. చెత్త సేకరణకు రుసుములు వసూలు చేస్తున్నట్లయితే వాటికి సంబంధించిన అధికారిక నిబంధనలు, రుసుముల వివరాలు, వసూలు చేసే వ్యక్తుల గుర్తింపు ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నారు.

### అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలి

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, చెత్త సేకరణ వాహనాల రాకపోకలకు సమయపట్టిక రూపొందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతి వార్డులో చెత్త సేకరణ సక్రమంగా జరుగుతుందా లేదా అన్నదానిపై సంబంధిత అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చెత్త సేకరణ వ్యవస్థలో ఎవరి బాధ్యత ఏమిటో స్పష్టత తీసుకురావడంతో పాటు, ప్రైవేటు వాహనాల వినియోగం ఉంటే వాటికి నియమ నిబంధనలు విధించి, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.







## లబ్ధిదారులకు షాక్

# రేషన్ బియ్యంలో భారీ కోత?

- 2.5 నుంచి 3 కిలోల వరకు తక్కువ తూకం..
- చీక్ మద్దూర్‌లో గ్రామస్తుల ఆగ్రహం

### మూడు నెలల రేషన్ ఒకేసారి

**హత్నూర, ఆగస్టు 18 (సిరి న్యూస్) : ప్రభుత్వం ప్రస్తుతం మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తున్న నేపథ్యంలో, లబ్ధిదారులకు అందాల్సిన బియ్యం లోనే కోతలు. రేషన్ డీలర్ కోతలు పెడుతున్నారంటూ హత్నూర మండలం చీక్ మద్దూర్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామం లోని రేషన్ షాప్ నంబర్ 3705008లో ప్రభుత్వం నిర్ణయించిన పరిమాణం కంటే ఒక్కో లబ్ధిదారుడికి సుమారు 2.5 నుంచి 3 కిలోల వరకు తక్కువగా బియ్యం తూకం వేసి ఇస్తున్నారని ఆరోపిస్తూ జిల్లా సివిల్ సప్లై అధికారులకు వినతి పత్రం అందజేశారు.**

మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇస్తుండటంతో లబ్ధిదారులకు అందాల్సిన మొత్తం పరిమాణం ఎక్కువగా ఉంటుందని, ఈ నేపథ్యంలో తూకంలో స్వల్ప తేడా వచ్చినా పెద్ద మొత్తంలో నష్టం జరుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. అయితే 2.5 నుంచి 3 కిలోల వరకు తక్కువగా ఇవ్వడం సాధారణ తూకం పొరపాటు కాదని, కావాలనే బియ్యం తగ్గించి ఇస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు. డీలర్‌పై అనుమానం రావడంతో సోమవారం గ్రామస్తులు మరో కాంటాతో బియ్యాన్ని తూకం వేసి పరిశీలించగా తక్కువగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. గత కొంతకాలంగా ఇదే విధంగా తక్కువ తూకంతో రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారని, దీంతో లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. మూడు నెలల బియ్యం ఒకేసారి తీసుకునే సమయంలోనే కిలోల కొద్దీ కోత పెడితే పేదల పరిస్థితి ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్‌లో అక్రమాలకు తావులేకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా సివిల్ సప్లై అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి రేషన్ షాపులోని స్టాక్, పంపిణీ రికార్డులు, తూకపు కాంటాలను తనిఖీ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సంబంధిత రేషన్ డీలర్‌పై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఇన్నాళ్లుగా లబ్ధిదారులకు జరిగిన నష్టంపై కూడా అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు.



# హోటళ్లలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

- వర్షాకాలంలో జాగ్రత్తలు పాటించాలి
- జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రదీప్ కుమార్

రామాయంపేట, ఆగస్టు 18 (సిరి న్యూస్) హోటల్ నిర్వాహకులు ఆహార భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని మెదక్ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రదీప్ కుమార్ సూచించారు. మంగళవారం నాడు రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు హోటళ్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హోటళ్లలో ఆహార పదార్థాల తయారీ విధానం, పరిశుభ్రత, ముడి సరుకుల నాణ్యత, ఆహార పదార్థాల నిల్వ విధానాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. హోటళ్లలో ఆహార పదార్థాల తయారీకి నాణ్యమైన ముడి సరుకులను మాత్రమే వినియోగించాలని సూచించారు. వంట చేసే ప్రదేశాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, తయారైన ఆహారాన్ని సురక్షితమైన పద్ధతుల్లో నిల్వ చేయాలని తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించడం హోటల్ నిర్వాహకుల బాధ్యత అన్నారు.హోటళ్లలో అపరిశుభ్రత, నాణ్యత లేని పదార్థాల వినియోగం, ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘనలు గుర్తిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార భద్రతా ప్రమాణాల అమలుపై తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా హోటల్ నిర్వాహకులు సహకరించాలని ప్రదీప్ కుమార్ కోరారు.





